నేటి దినపత్రిక
సూర్య
గురువారం 29 ఫిబ్రవరి 2024 పేజీలు 12
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

వాలంటీర్ల సేవలకు..
# విలువ కట్టలేం..

- సచివాలయ వ్యవస్థ ఒక అద్భుతం
- వాలంటీర్ల కృషి వల్లనే ప్రభుత్వ ఫలాలు డోర్ డెలివరీ
- రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని
- గుంటూరులో వాలంటీర్లకు వందనం

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** వాలంటీర్ల సేవలకు విలువ కట్టలేమని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని తెలిపారు. గుంటూరు జింఖానా ఆడిటోరియంలో బుధవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ 7



## పొన్నూరు అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్తగా అంబటి మురళీ

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** పొన్నూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ సమన్వయకర్తగా అంబటి మురళీను నియమిస్తూ వైసీపీ కేంద్ర కార్యాలయం బుధవారం 2 లో



## యంగ్, డైనమిక్ పెమ్మసాని

**పెమ్మసాని పరిచయ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ వెల్లడి**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** తాడేపల్లిలోని నారా లోకేశ్ నివాసంలో టీడీపీ నేతలతో ఏర్పాటుచేసిన పరిచయ కార్యక్రమానికి టీడీపీ నాయకులు డా. పెమ్మసాని చంద్రశేఖర్ బుధవారం హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లోకేశ్ మాట్లాడుతూ పెమ్మసాని కుటుంబానికి టీడీపీతో ఎన్నో ఏళ్లుగా అనుబంధం ఉందని చెప్పారు. కష్టపడి పని చేయడంలో పెమ్మసాని వెనకడుగు వేసే వ్యక్తి కారని, తమతో పోటీగా పని చేయడానికి కూడా సిద్ధంగా ఉన్నారని లోకేశ్ తెలిపారు. పని చేసే వ్యక్తికి ప్రోటోకాల్‌తో పనిలేదని చెప్పారు. 2





## అన్నదాతకు ఆసర 2

ఎన్నో విప్లవాత్మక పథకాలు అమలు చేస్తున్న ప్రభుత్వం

ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు

## ఏదైనా గ్రహానికి వెళ్లి రిపోర్టు తేవాలా?:

ఏపీ హైకోర్టు ఆగ్రహం • 7లో..



వైఎస్సార్ రైతు భరోసా ద్వారా.. 7

## ఆర్థిక చేయూత



# అతని బలం, బలగం ప్రజలే..

- అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట
- ప్రజా క్షేత్రంలో కిట్టు పర్యటనలు
- ప్రజా హృదయాల్లో సుస్థిర స్థానం సంపాదించాలనే సంకల్పంతో అడుగులు వేస్తున్న కిట్టు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజాక్షేత్రంలో మమేకం అవుతూ నిర్విరామ యాత్రలు చేస్తున్న అలుపెరుగని పోరాట యోధుడు, అందరి వాడు కిట్టు అని అనిపించుకుంటున్న పేర్ని కృష్ణ మూర్తి (కిట్టు) బందరు నియోజకవర్గంలో తన పర్యటనల్లో వేగం పెంచి, నూతన ఒరవడికి శ్రీకారం చుడుతున్నారు. రాజకీయ అడుగులు నేర్పుగా, ఓర్పుగా వేస్తూ అందరివాడిగా బందరు నియోజకవర్గంలో 34 పంచాయితీల్లో ప్రతి గడపలో, ప్రతి మదిని తాకి, జగనన్న సంక్షేమ పథకాలు అందరికీ అందుతున్నాయా? అని అడగడం కనిపిస్తోంది. తమ ప్రభుత్వం అందించిన సాయం గూర్చి విస్తృత ప్రచారం చేస్తూ ప్రజల సాధక బాధకాలు తెలుసుకుంటూ ప్రజా హృదయాల్లో కిట్టు సుస్థిర స్థానం సంపాదించాలనే తపనతో, సంకల్పంతో మిగతా 2లో

# అతని బలం, బలగం ప్రజలే..









(మొదటిపేజీ తరువాయి)

అడుగులు వేస్తున్నారు. వైసీపీ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు కిట్టుకి వెన్నంటి ఉంటూ కిట్టు గెలుపుకి అవిరళ కృషి చేస్తున్నారు. బాల్యంలో మాటలు నేర్చిన మమకారం, ప్రజలకు ఇప్పుడు ఉపకారం చేయాలని, సహకారం అందించాలని ఆతృత గా సాయం కోసం ఎదురుచూసే ఆపన్నులకు అభయ హస్తం అందించాలని కిట్టు అలుపెరుగని పర్యటనలతో ప్రజల్ని ఆకట్టుకుంటు న్నారు. యువతరం కిట్టుకి అండగా వెన్నంటే ఉంటోంది. సేవా భావంతో, సంకల్ప దీక్షతో, దృఢ సంకల్పంతో, కార్య దక్షతతో ముందడుగులు వేస్తూ ప్రజలతో మమేకం అవుతున్నాడు యువ నాయకుడు. బందరు నియోజకవర్గంలో రాజకీయాల్లో కొత్తనీరు రావడానికి ఉత్సాహ, ప్రోత్సాహకాలు అందిస్తున్న' నాని తన తనయుడు కిట్టును రంగంలోకి దింపిన రాజకీయ దిగ్గజం. బందరు వైయస్సార్సీపీ నూతన యువ నాయకుడు పేర్ని కృష్ణమూర్తి (కిట్టు). రాజకీయ చతురత, ఆశయ సాధన, అణకువ, చక్కని భాషా పటిమ, ప్రజా సేవ, సమయపాలన, ప్రేమా నురాగాలు, ఆప్యాయత, క్రమ శిక్షణ, నిబద్ధత, నిజాయితీ, పుణికి పుచ్చుకున్న పేర్ని కిట్టు యువ నాయకుడిగా ప్రజల్లో రాటు దేలుతున్నారని నిస్సందేహంగా చెప్పవచ్చు. ఉన్నత చదువుల నిమిత్తం అమెరికా వెళ్ళాలని మనసులో ఆశయం ఉన్నా, ప్రజాసేవను మించిన భాగ్యం దొరకునా? అని తన అమెరికా పర్యటనకు కూడా స్వస్తి పలికి ప్రజాసేవలో రాణించాలనే సత్సంకల్పంతో రాజకీయాల్లో అడుగులు వేశారు కిట్టు. ఆ దిశగా పయనిస్తూ ప్రజల దశను మార్చాలి అని ఆశయ సాధనతో కృషి చేస్తున్నారు. కిట్టుకి నీడగా, బలంగా, బలగంగా, నాని చేయూత అందిస్తున్నారనడంలో ఏమాత్రం సందేహం లేదు. రాబోయే 2024 ఎన్నికల్లో యువ నాయకుడు కిట్టు గెలుపు, నల్లేరు మీద నడకల సాగే విధంగా ప్రణాళికలు రూపొందిస్తూ ముందడుగులు వేస్తున్నారు. ప్రజల్లో కిట్టు తన తండ్రి లక్షణాలు అందిపుచ్చుకొని ప్రజలతో మమేకం అవుతున్నారు. ఇప్పటికే గ్రామ గ్రామాన ఒక విడత 34 పంచాయితీల్లో పర్యటనలు పూర్తి చేశారు. బందరు నగరంలో 50 డివిజన్ లలో సుడిగాలి పర్యటనలు పూర్తి చేశారు.

**అభివృద్ధి, సంక్షేమానికి పెద్ద పీట**

ప్రజా హృదయాలు చూరగొంటూ పర్యటనలు చేస్తూ వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ, ప్రజా క్షేత్రంలో కిట్టు అలుపెరుగని పర్యటనలు చేస్తూ వారి అభిమానాన్ని కొల్లగొడుతున్నారనడంలో ఎలాంటి సందేహం లేదు. బందరు నియోజకవర్గ అభివృద్ధికి, పోర్టు సాధన, మెడికల్ కళాశాల ప్రారంభం, తదితర అభివృద్ధి పనులను సవివరంగా ప్రజలకు తెలియజేస్తూ పర్యటనల్లో తనదైన శైలిలో దూసుకుపోతున్నారు. పల్లె, పల్లెల్లో ప్రజల గుండె తలుపులు తడుతూ వారితో మమేకం అవుతున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి తో మాట్లాడి చొరవగా 20 కోట్ల నిధులు నియోజకవర్గ అభివృద్ధికి తీసుకు వచ్చి అభివృద్ధిలో నియోజకవర్గాన్ని పరుగులు పెట్టిస్తు న్నారు. యువకుడు, స్ఫుర ద్రుపి, మెండైన నాయకత్వ లక్షణాలున్న కిట్టు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ అలుపెరుగని పోరాటం చేస్తున్నాడు. కుటుంబ పాలన అని, విమర్శించినా తనదైన శైలిలో ప్రజాక్షేత్రంలో కిట్టు దూసుకుపోతున్నారు. బందరు నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో చేయవలసింది మిగిలిఉందని, రాబోయే రోజుల్లో ఆ పనులు పూర్తిచేసి బందరు నగరాన్ని సుందర నగరంగా తీర్చిదిద్దుతానని హామీ ఇస్తున్నారు. నియోజకవర్గ ఇన్చార్జిగా యువ నాయకుడికి అరుదైన అపురూప గౌరవం దక్కింది. జగన్మోహన్ రెడ్డి మొదటి జాబితాలోనే బందరు నియోజకవర్గానికి ఇన్చార్జిని ప్రకటించడం నిజంగా అభినందించదగ్గ విషయమే. అప్పటినుండి అలుపెరుగక బందరు నియోజకవర్గంలో పర్యటిస్తూ, ఇప్పటికే ఒక విడత ప్రచారాన్ని పూర్తి చేసుకొని, మరో విడత ప్రచారంలో దూసుకుపోతున్నారు కిట్టు. రాబోయే ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ప్రచారంలో నూతన ఒరవడికి శ్రీకారం చుడుతూ పర్యటనలు వేగవంతం చేస్తున్నాడు. కరోనా సమయం నుండి తనలో నాయకత్వ లక్షణాలు వెలుగులోకి వచ్చాయి. కరోనా సమయంలో కరోనా వచ్చిన పేషెంట్ల సేవే లక్ష్యంగా ప్రాణాలకు తెగించి వారి యోగక్షేమాలు తెలుసుకుంటూ అనన్యమైన సేవలు అందించారు. రెండుసార్లు తనకి కరోనా వచ్చినా సరే ఆరోగ్యాన్ని లెక్కచేయక త్వరగా కోలుకొని ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం చేస్తున్న పోరాట యోధుడు అని చెప్పొచ్చు. జగనన్న ప్రవేశపెట్టిన పథకాలని ప్రజలకు చేరువ చేయడంలో కృతకృత్యులయ్యారు. అమ్మ ఒడి, విద్యా దీవెన, ఆసరా, వృద్ధాప్య పెన్షన్, రైతు భరోసా తదితర పథకాలు లబ్ధిదారులకు సకాలంలో అందుతున్నాయో, లేదో ఎప్పటికప్పుడు తెలుసుకుంటున్నారు. యువ నాయకుడిగా ప్రతిభగల నాయకుడికి పట్టం కట్టాలనే జగన్మోహన్ రెడ్డి సంకల్పానికి కిట్టు బలాన్ని ఇచ్చారు. ఆ బలానికి పేర్ని నాని బలగం తోడయ్యింది.

మరో 45 రోజుల్లో ఎన్నికలు ఆసన్నం అవుతున్నాయి. ఇప్పటికే ఒక విడత ప్రచారాన్ని పూర్తి చేసుకున్న పేర్ని కిట్టు, అలసట ఎరుగని పోరాటం చేస్తూ ప్రజల్లో మమేకమవుతూ పర్యటనలను వేగవంతం చేస్తూ ముందుకు దూసుకుపోతున్నాడు. గెలుపే లక్ష్యంగా పనిచేస్తున్న పేర్ని కిట్టుకి విజయం లభిస్తుందని ఆశిద్దాం..!

## పొన్నూరు అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్తగా అంబటి మురళి

(మొదటిపేజీ తరువాయి)

రాత్రి ప్రకటించింది. ప్రస్తుత ఎమ్మెల్యే కిలారు వెంకట రోశయ్యను గుంటూరు పార్లమెంట్ వైసీపీ అభ్యర్థిగా ప్రకటించారు. గత కొంతకాలం క్రితం గుంటూరు పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన ఉమ్మారెడ్డి వెంకటరమణ పోటీ నుంచి తప్పుకున్నారు. వెంకటరమణ కు కిలారి వెంకట రోశయ్య స్వయాన బావ, పొన్నూరు అసెంబ్లీ వైసీపీ సమన్వయకర్తగా నియమించబడ్డ అంబటి మురళి రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబుకు సోదరుడు.



## యంగ్, డైనమిక్ పెమ్మసాని

(మొదటిపేజీ తరువాయి)

తనకు పార్టీ పరంగా గ్రౌండ్ వర్క్ చేయడం అంటే ఇష్టమని ఓ ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. అనంతరం పెమ్మసాని మాట్లాడుతూ ఎన్నో చోట్ల అవకాశం ఉన్నా, యువరాజు ఈ నియోజకవర్గాన్ని ఎంచుకోడం మంగళగిరి వాసుల అదృష్టం అని, ఆ అవకాశాన్ని నియోజకవర్గం ఉపయోగించుకోవాలని కోరారు. చంద్రబాబు ప్రవేశపెట్టిన 'సూపర్ సిక్స్', 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ' వంటి హామీలను నియోజకవర్గంలో ప్రతీ గుమ్మానికి చేర్చాలని సూచించారు. లోకేశ్ అందుబాటులో లేకపోతే ప్రజల కోసం తాను కూడా తిరగడానికి సిద్ధంగా ఉన్నానన్నారు. ప్రతీ ఒక్కరూ కష్టపడి అత్యధిక మెజారిటీతో లోకేశ్ ను గెలిపించుకోవాలన్నారు.

**అదృష్ట నియోజకవర్గాలు..**

అలుపెరగని యోధుడిలా చంద్రబాబు ప్రతికూల సమయాల్లోనూ పని చేస్తున్నారని, ప్రజలను వదలేని నాయకుడు అని అన్నారు. ఈ రాష్ట్రంలో కుప్పం, మంగళగిరి ఈ రెండు నియోజకవర్గాలు అదృష్టం చేసుకున్నాయన్నారు. రాష్ట్ర బాధ్యతలతో పాటు మంగళగిరి బాధ్యతలు





భుజాన వేసుకొని పనిచేస్తున్న లోకేశ్ కు మద్దతుగా మనమందరం పనిచేయాలని కోరారు. ఒక్కమాటలో చెప్పాలంటే మంగళగిరిలో లోకేశ్ పై ప్రత్యర్థి నిలబడాలంటే భయపడాలన్నారు. చరిత్రలో నిలబడేలా లోకేశ్ కు మెజారిటీ ఇచ్చి గెలిపించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమం అనంతరం మంగళగిరి టౌన్, రూరల్, తాడేపల్లి టౌన్, రూరల్, దుగ్గిరాల మండల టీడీపీ నాయకులతో సమావేశమైన లోకేశ్ స్థానిక సమస్యలతో పాటు కార్యకర్తల పని తీరుపై రివ్యూ సమావేశం నిర్వహించారు.

## అన్నదాతకు ఆసర



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు ఆసరాగా నిలిచేందుకు విప్లవాత్మక పథకాలను అమలుచేస్తోందని.. వీటిని సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని కలెక్టర్ ఎస్.డిల్లీ రావు సూచించారు. వరుసగా అయిదో ఏడాది మూడో విడతగా వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ సాయంతో పాటు పంట రుణాలకు సంబంధించి సున్నా వడ్డీ రాయితీని రైతుల ఖాతాల్లో నేరుగా జమచేసే కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కలెక్టరేట్ వీసీ హాల్ నుంచి కలెక్టర్ ఎస్.డిల్లీరావు.. విజయవాడ నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు అవుతు శ్రీశైలజారెడ్డి, బెల్లం దుర్గ, రాష్ట్ర కాపు కార్పొరేషన్ ఛైర్మన్ అడపా శేషగిరి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ ఎస్కే ఆసిఫ్, జైన్ కార్పొరేషన్ ఛైర్మన్ మనోజ్ కొఠారి, ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్పర్సన్ బండి శివశక్తి పుణ్యశీల, జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ డి.దామోదర్రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్పర్సన్ టి.జమల పూర్ణమ్మ తదితరులు హాజరయ్యారు. రాష్ట్ర ముఖ్యమంత్రి బటన్ నొక్కి లబ్ధి మొత్తాలను రైతుల ఖాతాల్లో జమచేసిన అనంతరం కలెక్టర్ డిల్లీరావు.. ప్రజాప్రతినిధులు, వివిధ కార్పొరేషన్ల ఛైర్మన్లు, అధికారులతో కలిసి జిల్లాకు చెందిన రైతులకు ఆర్థిక సహాయానికి సంబంధించిన మెగా చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ కింద అయిదో ఏడాది మూడో విడతలో 1,42,011 మంది రైతులకు రూ. 28.73 కోట్ల లబ్ధి చేకూరినట్లు తెలిపారు. అదే విధంగా 30,405 మంది రైతులకు రూ. 7.72 కోట్ల సున్నా వడ్డీ రాయితీ అందుతున్నట్లు వెల్లడించారు. రబీ (2021-22), ఖరీఫ్ (2022)లో పంట రుణాలు తీసుకొని సకాలంలో చెల్లించిన రైతులకు వడ్డీ రాయితీని నేరుగా రైతుల ఖాతాల్లో జమచేయడం జరుగుతోందన్నారు. వైఎస్ఆర్ రైతు భరోసా-పీఎం కిసాన్ ద్వారా 2019-20 నుంచి 2023-24 (రెండు విడతలు) వరకు 1,41,726 రైతు కుటుంబాలకు దాదాపు రూ. 815 కోట్ల మేర లబ్ధి చేకూరిందని వెల్లడించారు. సొంత భూమి సాగుచేసుకుంటున్న రైతులతో పాటు ఎస్సీ,ఎస్టీ, బీసీ, మైనారిటీ కౌలు రైతులు, ఆర్వోఎఫ్ఆర్ రైతులకు కూడా వైఎస్ఆర్ రైతు భరోసా కింద సాయం అందుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, సహాయాలను సద్వినియోగం చేసుకుని మంచి దిగుబడులు సాధించి మెరుగైన ఆదాయాలు పొందాలని కలెక్టర్ డిల్లీరావు సూచించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ, ఉద్యాన అధికారులు ఎస్.నాగమణెమ్మ, పి.బాలాజీ కుమార్, డీఏఏబీ సభ్యులు, వివిధ ప్రాంతాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బంక్‌లో లూజు పెట్రోల్ విక్రయాలు





**లీటర్ ధర 120.**

**బంకులో పనిచేసే సిబ్బందితో అమ్మకాలు**

**రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ తనిఖీ.**

**అధిక ధరలు లూజు విక్రయాలు వాస్తవమే ఆర్ఐ**

**కృత్తివెన్ను ఫిబ్రవరి 28 మేజర్ న్యూస్ :** నిబంధనలను తుంగలో తొక్కి వారి ఇష్టానుసారంగా పెట్రోల్ అమ్మకాలను చేపడుతున్న సంఘటన కృత్తివెన్ను ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో చోటుచేసుకుంది. బుధవారం పెట్రోల్ బంక్ లో పెట్రోల్ అయిపోవడంతో వేరే పెట్రోల్ బంకులో నుంచి 50 లీటర్ల ప్లాస్టిక్ క్యాన్ల ద్వారా పెట్రోల్ తీసుకువచ్చి కృత్తివెన్ను ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్‌లో అమ్మకాలు చేపట్టారు. వాడి పారేసిన వాటర్ డబ్బాలతో లీటర్ ధర 120 రూపాయలు చొప్పున అమ్మకాలు చేపడుతున్నారు. పెట్రోల్ బంకులో ఏర్పాటుచేసిన మిషన్ల ద్వారా తప్ప వేరే విధంగా పెట్రోల్ అమ్మకాలు జరపడం నేరం అని తెలిసిన ఏమి పట్టనట్లు యాజమాన్యం వ్యవహరించడం విడ్డూరంగా ఉంది. అయితే వాడేసిన వాటర్ బాటిల్లతో, పెట్రోల్ కొలత కొలిచి వచ్చిన వాహనాలకు అధిక ధరలకు విక్రయాలు స్వయంగా అక్కడ పనిచేసే సిబ్బందితోనే అమ్మకాలు జరపడం చూస్తుంటే ఔరా అనిపిస్తుంది. అంతేకాకుండా లీటర్ పెట్రోల్ ధర సుమారు 112 రూపాయలు ప్రభుత్వ ధర నిర్ణయిస్తే పెట్రోల్ బంక్ లోనే ప్లాస్టిక్ డబ్బాలలో తెచ్చిన పెట్రోలును ఉపయోగించకూడని డబ్బాలలో పోసి లీటర్ 120 రూపాయలు చొప్పున బహిరంగంగా విక్రయాలు చేస్తున్నారు అంటే బంకు యాజమాన్యం ఎంత దారుణంగా బంకు నిర్వహణ చేపడుతుందో అర్థమవుతుంది. పెట్రోల్ బంకు యాజమాన్యం పెట్రోల్ నిల్వలు అయిపోతే పెట్రోల్ లేదు అని బోర్డు పెట్టవచ్చు కానీ బయట నుంచి పెట్రోల్ తీసుకువచ్చి ఇలా విడిగా ఎక్కువ ధరకు విక్రయాలు చేయడం ద్వారా దాని క్వాలిటీ విషయం వాహనదారులు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అంతేకాకుండా పెట్రోల్ బంక్ లో అమ్మకాలు చేపట్టే పెట్రోల్ అధిక ధరకు అమ్మటం కూడా నేరమే అయినప్పటికీ బంకు యాజమాన్యం ఇంత నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల పలువురు ఆశ్చర్యం, అసహనం వ్యక్తం చేస్తున్నారు.

ఇలాంటి పరిస్థితులు మరలా పునరావృతం కాకుండా సంబంధిత ఉన్నత అధికారులు చర్యలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు. దీనిపై బంకు యాజమాన్యాన్ని వివరణ కోరగా పెట్రోల్ నిల్వలు అయిపోవడంతో వాహనదారులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో బయటి నుంచి ప్లాస్టిక్ క్యాన్లలో పెట్రోల్ తీసుకువచ్చి విక్రయాలు జరపడం జరిగిందని ఇకనుంచి అలా విక్రాయాలు జరపమని వివరించారు.

దీనిపై రెవెన్యూ ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ను వివరణ కోరగా లూజు పెట్రోలు అమ్మటం నేరమని, ప్రభుత్వం నిర్ణయించిన ధరకు మాత్రమే పెట్రోల్ అమ్మకాలు జరపాలని అధిక ధరలకు విక్రయాలు చేపట్టడం కూడా తీవ్రంగా పరిగణించాల్సిన విషయం అన్నారు. వెంటనే పెట్రోల్ బంకును సందర్శించడం జరిగిందని అధిక ధరలకు అమ్మకాలు చేపట్టడం వాస్తవమేనన్నారు వేరే పెట్రోల్ బంకులో నుంచి ప్లాస్టిక్ క్యాన్లలో పెట్రోల్ తీసుకువచ్చి అమ్మకాలు జరిగాయని నిర్ధారించారు. దీనిపై చర్యలు తీసుకుంటామని వివరించారు.

## లక్ష్మీ గణపతి హోమ పూజలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడివాడ పట్టణం మెయిన్ రోడ్డు లోని శ్రీ విఘ్నేశ్వర స్వామి వారి దేవస్థానంలో సంకటహర చతుర్దశి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీ గణపతి హోమ పూజలు బుదవారం అత్యంత వైభవంగా జరిగాయి. వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య జరిగిన, హోమ పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులతో కలిసి దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు, వేదపండితులు హోమగుండంలో పూర్ణాహుతిని ఉన్నమర్పించారు. లోక కళ్యాణార్థం, మానవాళి హితం కోరుతూ లక్ష్మీ గణపతి హోమ పూజలు నిర్వహిస్తున్నామని వేదపండితులు తెలియజేశారు.

## మున్సిపల్ ఇంచార్జి చైర్మన్‌గా ఓర్సులక్ష్మీ ప్రమాణస్వీకారం



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** పట్టణంలో మున్సిపల్ ఇన్ ఛార్జ్ చైర్మన్ ప్రమాణ స్వీకార కార్య క్రమంలో ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ పాల్గొన్నారు. పురపాలక సంఘం ఇన్‌ఛార్జ్ చైర్మన్‌గా 15 వ వార్డు కౌన్సిల్ సభ్యురాలు ఓర్సు లక్ష్మి ప్రమాణ స్వీకారం అనంతరం బాధ్యతలు స్వీకరణ చేశారు.ఓర్సు లక్ష్మి శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్.. కౌన్సిలర్లు కో ఆప్షన్ సభ్యులు,వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి కృషి చేయాలని, పెండింగ్ పనులు త్వరితగతిన పూర్తి చేయాలని పురపాలక సంఘం అభివృద్ధి కృషి చేయాలని సూచించారు. అనంతరం ఇన్ ఛార్జ్ చైర్మన్ ఓర్సు లక్ష్మి మాట్లాడుతూ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్, తోటి కౌన్సిలర్లు సహకారంతో నందిగామ పట్టణ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ హేమమాలిని, ఏఈ ఫణి శ్రీనివాస్, సిబ్బంది, కౌన్సిల్ సభ్యులు, కో ఆప్షన్ సభ్యులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్‌గా వాసా పెద్ది రాజు



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** గన్నవరం ట్రాఫిక్ ఇన్ స్పెక్టర్‌గా నియమితులైన వాసా పెద్ది రాజు. 2009 బ్యాచ్‌కు చెందిన వాసా పెద్ది రాజు అడ్డతీగల, పామర్రు, అంగర, అమలాపురం, కాకినాడ లలో సబ్ ఇన్ స్పెక్టర్ గా పనిచేసి అనంతరం ఇన్ స్పెక్టర్ గా 2018 లో ప్రమోషన్ పొంది, పెనమలూరు, సిఐడి, కృష్ణా జిల్లా మచిలీపట్నం డీసీఅర్‌బిలలో పనిచేసి ప్రస్తుతం గన్నవరం ట్రాఫిక్ కి బదిలీ అయినారు. ఆయన మాట్లాడుతూ... గన్నవరంలో ట్రాఫిక్ నియంత్రణకు చర్యలు చేపడతామని, వాహనదారుల సైతం విధిగా ట్రాఫిక్ నిబంధనలో పాటిస్తూ వాహనాలు నడపాలని సూచించారు.

## దర్జీల అభివృద్ధికి సీఎం కృషి : సామినేని



**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** టైలర్స్ ఉన్నతంగా ఉండాలనే ఆకాంక్షతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారని ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని, ఆర్టీసీ డిపో సెంటర్, సామినేని విశ్వనాథం కార్మిక నగర్‌లో జగ్గయ్యపేట టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉదయభాను హాజరయ్యారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ దర్జీలకు ప్రభుత్వం అండగా ఉండటంతో పాటు వారి అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని అన్నారు. దర్జీలకు ఏటా 10వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నారని తెలిపారు. సభలు, సమావేశాలు నిర్వహించుకోవడానికి గతంలో మీకు సరైన వేదిక ఉండేది కాదని నేడు మా హయాంలో మీ అందరి కోసం ఒక భవనాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. దర్జీలతో పాటు కొన్ని సంఘాల వారికి కూడా స్థలాలు ఏర్పాటు చేసి భవనాలు నిర్మించడం జరిగిందని చెప్పారు. దర్జీలంతా ఐక్యంగా టైలర్స్ డే వేడుకలు జరుపుకోవడం అభినందనీయమన్నారు. అనంతరం ఉదయభానుని టైలర్స్ ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, టైలర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు రాన్ షోరూం ప్రారంభం




**విజయవాడ, మేజర్ న్యూస్ :** పురుషుల దుస్తుల బ్రాండ్ రాన్, తమ నూతన షోరూంను నగరంలో ప్రారంభించనుంది. గాయత్రినగర్ లో ఏర్పాటు చేసిన రాన్ ప్రత్యేక షోరూంను గురువారం ప్రారంభించనున్నారు. అందాల హీరోయిన్ నేహాశెట్టి ఈ కార్యక్రమంలో పాల్గొని సందడి చేయనున్నారు. ముగ్గురు అభిమానులతో హీరోయిన్ నేహాశెట్టి ఫొటో సెషన్ లో పాల్గొంటారు. షోరూం ప్రారంభ సందర్భంగా ప్రత్యేక ఆఫర్ కింద తొలి 50 మంది కొనుగోలుదారులకు రూ.500 విలువైన మూవీ ఓచర్ ను ఉచితంగా అందిస్తామని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.

## విక్రయానికి శాంసంగ్ గెలాక్సీ బుక్4 సిరీస్

**విజయవాడ, మేజర్ న్యూస్ :** గెలాక్సీ బుక్4 ప్రో 360, గెలాక్సీ బుక్4 ప్రో, గెలాక్సీ బుక్4 360తో కూడిన అత్యంత తెలివైన పీసీ లైనప్, శాంసంగ్ గెలాక్సీ బుక్4 సిరీస్ దేశంలో విక్రయించబడుతోంది. గెలాక్సీ బుక్4 సిరీస్ కొత్త ఇంటెలిజెంట్ ప్రాసెసర్, మరింత స్పష్టమైన, ఇంటరాక్టివ్ డిస్‌ప్లే, బలమైన సెక్యూరిటీ సిస్టమ్‌తో వస్తుంది. ఇది అత్యుత్తమ ఉత్పాదకత, చలనశీలత, కనెక్టివిటీని అందించే ఏఐ పీసీల యొక్క కొత్త శకాన్ని ప్రారంభించింది. ఈ జోడింపులు పరికరాన్ని మెరుగుపరచడమే కాకుండా మొత్తం శాంసంగ్ గెలాక్సీ పర్యావరణ వ్యవస్థను మెరుగుపరచి, ఏఐ ఆవిష్కరణపై శాంసంగ్ యొక్క దృష్టిని వేగవంతం చేస్తాయి. ఇది స్మార్ట్‌ఫోన్ లేదా టాబ్లెట్‌లోని అనుభవం వలె ఆప్టిమైజ్ చేయబడిన, సుపరిచితమైన టచ్ ఆధారిత వినియోగదారు ఇంటర్‌ఫేస్‌తో పూర్తిగా ఇంటరాక్టివ్‌గా ఉంటుంది.

## ఘనంగా టైలర్స్ డే వేడుకలు



**విజయవాడ, మేజర్ న్యూస్ :** నవ్యాంధ్ర విజయవాడ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 36వ టైలర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. హనుమంతరాయ గ్రంథాలయంలో జరిగిన ఈ వేడుకలకు అసోసియేషన్ సెక్రటరీ పిల్లి అనిల్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమ ప్రారంభంలో, కుట్టు మిషన్ ఆవిష్కర్త ఎలియాస్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసిన ప్రముఖులు.. ఆయనకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి సుబ్బారావు (దత్తా), గౌడుగు కృష్ణారెడ్డి తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై, సమాజానికి టైలర్లు అందిస్తున్న సేవలను కొనియాడారు. కార్యక్రమంలో సిల్వెస్టర్ మిమిక్రీ ప్రదర్శన, లావణ్య బృందం భరత నాట్య ప్రదర్శన, కేవీ భాస్కర్ బృందం హాస్య వల్లరి సభికులను అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో నవ్యాంధ్ర విజయవాడ టైలర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవ సలహాదారు కొండేటి కృష్ణ, స్టీరింగ్ కమిటీ చైర్మన్ కూరపాటి రాఘవరాజు, ప్రెసిడెంట్ జె.డి. కళ్యాణ్, వైస్ ప్రెసిడెంట్ ఎండీ షఫీవుల్లా, జాయింట్ సెక్రటరీ షేక్ అస్లాం, కోశాధికారి జె. దుర్గ తదితరులు పాల్గొన్నారు.

## చిత్ర లేఖన వ్యాసరచన పోటీలు




**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** ఇంటాక్ భారత జాతీయ కళా సంస్కృతిక వారసత్వ పరిరక్షణ సంస్థ మచిలీపట్టణం చాప్టర్ వారు బందర్ రూరల్ మెకావాని పాలెం లో ని నీషియా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో చిత్ర లేఖన వ్యాస రచన పోటీలు హెరిటేజ్ మాన్యుమెంట్స్ అను అంశం పై నిర్వహించారు. 90 మంది విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహం గా పాల్గొన్నారు. మెరుగైన ప్రదర్శన కనబరచిన వారికి ప్రశంస పత్రాలు సంస్థ కన్వీనర్ డా ఉడత్తు శ్రీనివాసరావు అందచేశారు. ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలలో నిలిచిన వారికి నగదు బహుమతులు అందచేశారు. విద్యార్థులకు ప్రశంసపత్రాలు అందచేశారు.ఈ కార్య క్రమంలో డా ఉడత్తు శ్రీనివాస రావు, దేవత గణేష్, ప్రిన్సిపాల్ రాకేష్ పౌల్ తదితరులు పాల్గొన్నారు.

## రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్‌లో జాతీయ సైన్స్ డే



**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక రవీంద్ర భారతి పబ్లిక్ స్కూల్ బాలాజీ నగర్ శాఖలో జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని సైన్స్ ఎక్స్ పో నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సివి.రామన్ సైన్స్‌కి చేసిన కృషి గురించి వివరించారు. 1928లో రామన్ ఎఫెక్ట్ ఫలితంగా సైన్స్ అభివృద్ధి పథంలోకి వచ్చిందని, సీవి రామన్‌కి నోబెల్ పురస్కారం, భారతరత్న వంటి అవార్డులు పొందారన్నారు. జాతి అభివృద్ధిలో సైన్స్ పాత్ర ఎనలేనిది అన్నారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలలో నేర్చుకున్న ప్రయోగా త్మక ప్రదర్శనలు చేయడం, తమ విద్యార్థుల ప్రతిభకు అద్భుత నిదర్శనమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** స్థానిక రైతు పేటలో గల శ్రీ చైతన్య పాఠశాలలో ఫిబ్రవరి 28 డాక్టర్ చంద్రశేఖర్ రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ యొక్క గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని ప్రిన్సిపల్ గుత్తా ప్రదీప్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 400కు పైగా ప్రాజెక్ట్స్ ను విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శనకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన నందిగామ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ హనీష్ విద్యార్థులను అవయనించారు. ఈ ప్రదర్శనలో బహుమతులు పొందిన విద్యార్థినీ విద్యార్థులకు సీఐ హనీష్ బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ఈజీఎం, మురళీకృష్ణ ఆర్ఐ, వినోద్ విచ్చేసి అధ్యాపక బృందాన్ని విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## కాకతీయ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్లో..



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని కాకతీయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్‌లో జాతీయ విజ్ఞాన దినాన్ని పురస్కరించుకుని బుధవారం విద్యార్థులచే విజ్ఞాన ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. పాఠశాలలో నేర్చుకున్న బోధన అంశాలను నిజ జీవితంలో ఉపయోగించే ప్రదర్శన మోడల్ ప్రాజెక్ట్స్ ని వారి యొక్క నైపుణ్యం తో తయారు చేసి అత్యంత అద్భుతంగా ప్రదర్శించారు. విద్యార్థులందరూ చాలా ఆసక్తితో వారు చేసిన ప్రాజెక్ట్ మోడల్స్ ను, ప్రదర్శన సందర్శించుటకు విచ్చేసిన తల్లిదండ్రులకు, అపోల్లో స్కూల్ విద్యార్థులకు, ఆద్యంతం అనేక విషయాలను నేర్చుకునే విధముగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాకతీయ విద్యాసంస్థల కాపా రవీంద్రనాథ్ విచ్చేసి విద్యార్థుల ప్రదర్శనను అభినందించారు. ప్రదర్శన సందర్శించిన తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులు, విజ్ఞాన ప్రదర్శనను, నైపున్యతను ఎంతగానో అభినందించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు ఇంత మంచి అవకాశం కల్పించిన పాఠశాల యాజమాన్యం లికార్తికేయ కాపా, సుష్మ కార్తికేయనీ పాఠశాల ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర బృందాన్ని అభినందించారు.

## నెల్లూరు రవీంద్రాభారతి స్కూల్‌లో సైన్స్ ఎక్స్ పో ప్రారంభించిన పేర్ని కిట్టు



**మచిలీపట్నం, మేజర్ న్యూస్ :** స్థానిక మచిలీపట్నం నెల్లూరు రవీంద్ర భారతి స్కూల్‌లో సైన్స్ ఎక్స్ పో పేర్ని కృష్ణమూర్తి కిట్టు ప్రారంభించారు. విద్యార్థులు తయారుచేసిన సైన్స్ ఎక్స్‌పో ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో డీన్ శ్రీకాంత్, ప్రిన్సిపాల్ సీతామహాలక్ష్మీ, కార్పోరేటర్ ముంతాజ్, నేషనల్ కాలేజి డైరెక్టర్ జ్యోతి పాల్గొన్నారు.

# రంగుల కాంతి పుంజం రామన్

**ప్రధానోపాధ్యాయులు కె. మహాలక్ష్మి**








**కృష్ణలంక, మేజర్ న్యూస్ :** స్థానిక శ్రీ చైతన్య కృష్ణలంక శాఖలో నేషనల్ సైన్స్ డేని పురస్కరించుకొని పాఠశాల ఆవరణలో సైన్స్ ఎక్స్పో కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కె.మహాలక్ష్మి మాట్లాడుతూ సైన్స్ విథౌట్ రెలిజియన్ లేమ్, రెలిజియన్ విథౌట్ సైన్స్ బ్లైండ్ అని సైన్స్ గొప్పతనాన్ని తెలిపారు. భౌతికశాస్త్రంలో అపారమైన కృషి చేసిన వ్యక్తి సీవీ రామన్ కాంతి పరిక్షేపణపై అపారమైన పరిశోధనలు చేసి 1928లో రామన్ ఎఫెక్స్ ని కనుగొన్న జ్ఞాపకార్థం భారతదేశం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవం జరుపుకుంటుంది. ఈ సంవత్సరం "ఇండిజినస్ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్" అనే థీమ్‌ను అనుసంధానంగా నిర్వహిస్తున్నారు. యువత టెక్నాలజీని వినియోగిస్తూ సమయాన్ని వృథా చేసుకోకుండా వారి భవితకు బాటలు వేసుకుంటు అప్రోచ్, ఆటిట్యూడ్, జ్ఞానం, ఆసక్తితో విజ్ఞాన శాస్త్రం వైపు అడుగులు వెయ్యాలన్నారు. మన సంస్కృతి సంప్రదాయాలను అనుసరించి నడుచుకోవాలని, మనం చేసే ప్రతిపని వెనుక సైన్స్ దాగి ఉందని, విద్యార్థులకు శాస్త్రీయ జ్ఞానం, ఆవిష్కరణ గురించి అవగాహన కలిగించారు. ముఖ్యతిథులుగా విచ్చేసిన బ్లాసమ్స్ మదర్, చైల్డ్ కేర్ హాస్పటల్ డాక్టర్స్ మహిత బొప్పన, డా.హిమబిందు శాఖమూరి సైన్స్ ఎక్స్ పోలో పాల్గొని విద్యార్థులకు సైన్స్ పట్ల ఉన్న మక్కువ, ఉత్సాహాన్ని వారు చేసి న ప్రాజెక్టులను చూసి అభినందించారు. సుమారు 250కి పైగా ప్రాజెక్టులో డైజెస్టివ్ సిస్టమ్, వాటర్ ఫాల్స్, బ్రెయిన్స్, హార్ట్ వర్కింగ్ మోడల్, రెస్పరేటివ్ సిస్టమ్, ఫొటోసిన్తసైజ్, అగ్రికల్చర్ రోబోట్, ప్లాంట్ సెల్, డైయాలసిస్, బ్లూ టూత్ కార్, యాసిడ్రైన్, అల్ట్రాఫిల్టరేషన్, వర్కింగ్, ప్యారల్ల్ కనక్షన్ ఆఫ్ బల్బ్, ఐడ్రాలిక్ లిఫ్టర్, వాటర్ పొల్యూషన్, డిస్టిల్డ్ వాటర్ మొదలైన ప్రాజెక్టులు అత్యంత ఆకర్షణీయంగా నిలిచాయన్నారు. సైన్స్ ఎక్స్పో కార్యక్రమంలో ఈ.జి.యం. మురళి కృష్ణ, ఆర్.ఐ.జె.రాజేష్ బాబు, అకడమిక్ డీన్ ఆర్.రవి, ఇన్‌చార్జ్‌లు, రాజేష్ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులకు శాస్త్రవిజ్ఞానం పట్ల కలిగిన ఉత్సాహాన్ని, వారిలోని తృష్ణను అభినందించారు.

## జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం







**నందిగామ, మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని చింతలపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా సైన్స్ దినోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు విజ్ఞాన మేళాలో భౌతిక రసాయన, జీవశాస్త్రాలకు, సంబంధించిన పలు వర్కింగ్ మోడల్స్ ప్రదర్శించారు. అనంతరం విద్యార్థులు "సెల్ఫోన్ భూతం" అని స్కిట్ ప్రదర్శించి పలువురు మన్నలను పొందారు. అలాగే సివి రామన్ గా తేజస్సు అభినయం చక్కటి హావభావాలు కనపరిచాడు. అనంతరం విద్యార్థులకు క్విజ్, వక్తృత్వం పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. అలాగే విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో జాతీయ పతాకం పట్టుకొని సెల్యూట్ చేశారు. అనంతరం పాఠశాలలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయులు వేంకట్, జీవశాస్త్ర ఉపాధ్యాయిని రాజేశ్వరిలను విద్యార్థులు ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. వీరికి బహుమతులు ఉపాధ్యాయులు వెంకట్ వారి అమ్మ అన్నాబత్తుల లక్ష్మి నర్సమ్మ జ్ఞాపకార్థం సమకూర్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రదానోపాధ్యాయులు వెంకట్, ఉపాధ్యాయులు పి.రఘు, జి.శ్రీలక్ష్మి, కే బాలాజీ, జి. రాజేశ్వరి ఎస్ కే జానీమియా, హేమ జి.సత్యనారాయణ, టి. నాగేశ్వరరావు, మొదలగు వారు పాల్గొన్నారు.

## నారాయణ స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ డే







**విజయవాడ, మేజర్ న్యూస్ :** స్థానిక నారాయణ స్కూల్ పటమట హై స్కూల్ రోడ్డు బ్రాంచ్‌లో జాతీయ సైన్స్ దినోత్సవ పురస్కరించుకొని సైన్స్ ఎక్స్ పో జరిగింది. ఈ సైన్స్ ఎక్స్ పోలో స్కూల్ విద్యార్థిని విద్యార్థులు తమ సైన్స్ ప్రాజెక్ట్‌ను తామే స్వయంగా పలు వర్కింగ్ మోడల్స్ ను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధులు మాట్లాడుతూ ప్రముఖ భౌతికశాస్త్రవేత్త చంద్రశేఖర్ వెంకటరామన్.. ఆయన 1928 ఫిబ్రవరి 28న రామన్ ఎఫెక్ట్‌ను కనుగొనడంతో ఆ రోజును జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. భౌతికశాస్త్రంలో రామన్ చేసిన అపారమైన సేవలకు గుర్తింపుగా ఆయన గౌరవార్దం ఆ తేదిని జాతీయసైన్స్ దినంగా ప్రభుత్వం ప్రకటించింది. రామన్ జీవితంలో మరో మైలురాయి రామన్ ఎపెక్ట్ సిద్దాంతం.. వస్తువు మీద కాంతి కిరణం పడితే అది పరివర్తనం చెందుతుందని.. దాని వల్లనే అది తన గమనాన్ని మార్చుకుంటుందని తన సిద్దాంతాల ద్వారా రుజువు చేశారు రామన్. అప్పటికున్న అరకొర సదుపాయాలతోనే మన దేశ విజ్ఞాన కిరణాలను నలుదిశలా ప్రసరింపజేశారు. విద్యార్థిని, విద్యార్థులు సైన్స్ ఎక్స్ పోకు చూపిస్తున్న ఆశక్తి అభినందనీయమని, విద్యార్థుల మేధో శక్తితో విజ్ఞాన శాస్త్రం వైపు మరెన్నో అడుగులు వెయ్యాలన్నారు. ఈ సైన్స్ ఎక్స్ పో కు ముఖ్య అతిథులుగా ఎ.జి.ఎం మురళీ కిషోర్, హైస్కూల్ కో ఆర్డినేటర్ ముత్తారెడ్డి, ఇ ఛామ్స్ కో ఆర్డినేటర్ జహూర్ ఫాతిమా ఖాన్, ఇ కిడ్స్ కో ఆర్డినేటర్ కనకదుర్గ, ప్రిన్సిపాల్ శామ్యూల్ రాజు, తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# సినిమా సంఘాల సంఘటితమే సత్వర పరిష్కార మార్గం




తెనాలి, మేజర్ న్యూస్: సినీ పరిశ్రమలోని సమస్యలను కేంద్రం దృష్టికి తీసుకుని వెళ్ళాలంటే దేశవ్యాప్తంగా ఉన్న సినిమా యూనియన్లు అన్నీ సంఘటితమైతేనే పరిష్కారమార్గం దొరుకుతుందని మా - ఎపి వ్యవస్థాపకులు,సినీదర్శకుడు దిలీప్ రాజా చెప్పారు.స్తానిక మా-ఎపి కార్యాలయంలో బుధవారం మీడియాతో మాట్లాడుతూ ఒక యూనియన్ పైన మరొక యూనియన్ కు అసూ యద్వేషాలుంటే ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన కనిపించదన్నారు.ఎప్పుడో 1952 సినిమా టోగ్రఫీ చట్టాన్ని సవరిస్తూ కేంద్రప్రభుత్వం తీసుకువచ్చిన 2023 సినిమాటోగ్రాఫ్ చట్టంలో సవరణలకోసం భారతదేశంలో రిజిస్టర్ అయిన ప్రతి యూనియన్ నుండి ప్రతినిధులను కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖ పిలిపించి సమీక్షించ వలసిన అవసరం ఉందని ఆయన డిమాండ్ చేశారు.ఒకప్పుడు సినిమా అంటే డబ్బున్నోళ్ళ పరిశ్రమ అనే నానుడి నుండి నేడు డబ్బు పోగొట్టుకుంటున్నోళ్ళ వ్యాపారం కింద మారిపోయిందని ఆయన పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్మాతలు, పంపిణీ దారులు, ఎగ్జిబిటర్ల సంక్షేమం కోరుకోవాలని దిలీప్ రాజా కేంద్ర సమాచార ప్రసార మంత్రిత్వ శాఖకు విజ్ఞప్తి చేశారు.ప్రస్తుతం టాలీవుడ్ లో ఏడుగురు హీరోల సినిమాలకు మినహా మిగతా చిన్న సినిమాలకు ఓపెనింగ్స్ అంతగాలేవని ఆయన పేర్కొన్నారు. కులం మతంలేని సినిమాను చూస్తూ సాధారణ ప్రేక్షకులే కాకుండా బధిరులకు, చివరికి మంచంలో ఉన్న రోగులకు కూడా వినోదం అందించే సాధనం సినిమా కావడంతో అలాంటి మాధ్యమాన్ని కాపాడుకోవాల్సిన నైతిక బాధ్యత ప్రభుత్వాలకు ఉందన్నారు.కొన్ని రాష్ట్రాల్లో కోటి రూపాయలు సబ్సిడీ ఇస్తుంటే ఆంధ్రలో ఫిలిమ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ కమిటీ సిఫారసు చేసిన సినిమాలకు కేవలం పదిలక్షలు సబ్సిడీ కింద ప్రకటించడాన్ని పునరాలోచన చేయవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.ఏపి సిఎం ఆంధ్రలో సినిమాలు తీసుకో మని చెపుతుంటే కొన్ని ప్రాంతాల్లో అధికారులు అనుమతులు ఇవ్వక పోవడం దురదృష్టకరమని ఆయన చెప్పారు.

# జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహణ

తుళ్లూరు మేజర్ న్యూస్ : విఐటి-ఏపి విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్ & ఇన్నోవేషన్, ఇంక్యూబేషన్, ఎంట్రప్రెన్యూర్ సెల్ (%××జుజ%) సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం జాతీయ సైన్స్ దినోత్సవం నిర్వహించారు. 1928 లో ప్రొఫెసర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్ట్‌ని కనుగొన్న జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28 తేదీన జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించటం జరుగుతుంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ ఖాదర్ వలి (పద్మశ్రీ అవార్డు గ్రహీత, కృషి రత్న, మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా) మరియు గౌరవ అతిథిగా యడ్లపల్లి వెంకటేశ్వరరావు (పద్మశ్రీ అవార్డు గ్రహీత, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్) పాల్గొన్నారు. నోబెల్ గ్రహీత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ రామన్ ఎఫెక్ట్‌ను కనుగొన్న సందర్భంగా ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఈ రోజు సైన్స్ యొక్క ప్రాముఖ్యతను, దాని ఆచరణాత్మక అనువర్తనాలను మరియు సామాజిక అభివృద్ధి కోసం యువతరంలో శాస్త్రీయ స్వభావాన్ని పెంపొందించడమే ఈ జాతీయ సైన్స్ దినోత్సవం యొక్క ముఖ్య ఉద్దేశ్యం. ఈ సంవత్సరం జాతీయ సైన్స్ డే యొక్క నినాదం "వికసిత భారత్ కొరకు స్వదేశీ సాంకేతికత"ఈ కార్యక్రమంలో, ముఖ్య అతిథి డాక్టర్ ఎ ఖాదర్ వలి (పద్మశ్రీ అవార్డు గ్రహీత కృషి రత్న, మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా) మాట్లాడుతూ మీరు సరైన ఆహారం తీసుకుంటే, మందులు అవసరం లేదని తెలియచేసారు. రోజువారీ ఆహారంలో చిరుధాన్యాల ఆవశ్యకతను తెలియచేసారు. అవసరమైన పోషకాలు అధికంగా ఉండే చిరుధాన్యాలు (మిల్లెట్స్) తినడం వాళ్ళ అనారోగ్యాలను నివారించడంతో




పాటు మందులపై ఆధారపడటాన్ని తగ్గి ఆరోగ్యకరమైన జీవనాన్ని కొనసాగించవచ్చని తెలియచేసారు. మిల్లెట్లలో ఫైబర్, విటమిన్లు, ఖనిజాలు మరియు యాంటీఆక్సిడెంట్లు వంటి అవసరమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయని తెలియచేసారు.గౌరవ అతిథిగా యడ్లపల్లి వెంకటేశ్వరరావు (పద్మశ్రీ అవార్డు గ్రహీత, రైతు నేస్తం ఫౌండేషన్ చైర్మన్) మాట్లాడుతూ హానికరమైన పురుగుమందులు లేని సేంద్రియ వ్యవసాయ పద్ధతులతో పండించిన ఆహార ఉత్పత్తులను ఉపయోగించాలని, సింథటిక్ పురుగుమందులపై ఎక్కువగా ఆధారపడే సాంప్రదాయ వ్యవసాయ పద్ధతులు నేల, ఆరోగ్యం, నీటి నాణ్యత మరియు మొత్తం పర్యావరణ వ్యవస్థపై హానికరమైన ప్రభావాలను చూపుతాయని తెలియచేసారు. తెగుళ్ల నివారణ, భూసారం, పంటల నిర్వహణకు సహజ పద్ధతులను అవలంబించే సమగ్ర సేంద్రియ వ్యవసాయా విధానాన్ని ప్రోత్సహించడంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.విఐటి -ఏపి విశ్వవిద్యాలయం వైస్-ఛాన్సలర్ డాక్టర్ ఎస్. వి. కోటా రెడ్డి మాట్లాడుతూ పరిశోధన కార్యక్రమాలకు ప్రభుత్వం నిధుల కేటాయింపును గణనీయంగా పెంచవలసిన అవసరం ఉందని తెలియచేసారు. పరిశోధనాత్మక ప్రచురణలు మరియు పేటెంట్ల పరంగా భారతదేశం ప్రపంచవ్యాప్తంగా 4వ స్థానాన్ని పొందినప్పటికీ, దేశం యొక్క వార్షిక ప్రచురణ ఉత్పత్తి చైనా మరియు అమెరికాలతో పోలిస్తే చాల తక్కువగా ఉందని అన్నారు. విఐటి -ఏపి విశ్వవిద్యాలయం పరిశోధన ప్రచురణలు మరియు పేటెంట్స్ గణాంకాలను తెలియచేసారు. జాతీయసైన్సినోత్సవం పురస్కరించుకొని నిర్వహించిన ఇండస్ట్రీ కాంక్లేవ్ లో సేతు మాధవన్ (సీఈఓ, ఏపి ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్), డా।। బిజయ్ కుమార్ సాహు (సీనియర్ రీజినల్ మేనేజర్ మరియు హెడ్, ఎం ఆర్ డి సి), డాక్టర్ వెంకట రమణ (ఫౌండర్, అవేరా ఏఐ మొబిలిటీ), హరి ప్రసాద్ (మేనేజింగ్ డైరెక్టర్, గౌతమీ పంప్స్ అండ్ వాల్వ్స్), వినోద్ కుమార్ (మేనేజింగ్ డైరెక్టర్, జెస్పీడ్ క్రయో), జి. నరేంద్ర (శ్రీ ఐకాన్ ఫార్మస్యూటికల్స్ లాబొరేటరీస్), అఖిల్ పేర్ల (ఎగ్జిక్యూటివ్ అఫ్ క్యూఐ అండ్ క్యూసి, త్రివేణి ఫార్ములేషన్స్), హను కుమార్ (ప్రోగ్రాం మేనేజర్, ఇన్స్ట్రుమెంట్ సొసైటీ అఫ్ ఇండియా) పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీష్ చంద్ర ముదిగంటి, ప్రొఫెసర్ శ్రీనివాస్ (డీన్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్) డా. యం. వెంకట రజనీకాంత్ (అసోసియేట్ డీన్, స్కూల్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ సైన్సెస్), డాక్టర్ ఎ కె. సెంథిల్ (కన్వీనర్, నేషనల్ సైన్స్ డే 2024), డా।। అమిత్ చవాన్ (డైరెక్టర్, ఇన్నోవేషన్, ఇంక్యుబేషన్, ఎంటర్‌ప్రెన్యూర్ సెల్) , విద్యార్థులు, ఉపాధ్యాయులు, సిబ్బంది కూడా పాల్గొన్నారు.

# అసెంబ్లీలో అమరావతి జండా ఉండాలి



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజా రాజధాని అమరావతి ఉద్యమానికి గుర్తింపు ఇవ్వాలని, ఏపీ కొత్త అసెంబ్లీలో అమరావతి జెండా ఉండాలని అమరావతి బహుజన ఐకాస అధ్యక్షులు పోతుల బాలకోటయ్య తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబుకు సూచించారు. బుధవారం విజయవాడ ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 1600 రోజుల రాజధాని ఉద్యమం తెలుగు నేల పై చారిత్రక సందర్భం అని, ఏనుగు లాంటి వైసీపీ పార్టీని పీనుగులా మార్చిందని చెప్పారు. ఒకపక్క రాజధాని ఉద్యమంతో పాటు మరోపక్క డాక్టర్ సుధాకర్, డాక్టర్ అచ్చన్న, డ్రైవర్ సుబ్రహ్మణ్యం వంటి దళితులపై జరిగిన దాష్టికాలపై రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమించిన శక్తులకు ఎన్నికల ప్రక్రియలో గుర్తింపు ఇచ్చి, ఎమ్మెల్యే సీట్లు కేటాయించాలన్నారు. రాజకీయాలు కేవలం బరోడా మహారాజులకే పరిమితం కాదని, ప్రజా ఉద్యమాలలో నుంచి పుట్టిన విశ్వసనీయత కలిగిన నాయకులకు కూడా చోటు ఉంటుందని రాష్ట్ర ప్రజలకు నమ్మకం కలిగించాలి న్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పెట్టిన కులాల కార్చిచ్చు రగులుతూనే ఉందని, సామాజిక కులాల సమప్రాధాన్యత ఇవ్వటం ద్వారా కార్చిచ్చును ఆపొచ్చని తెలిపారు. ఎంతటి గుమగుమలాడే వంటకాలు తయారుచేసినా, ఉప్పు లేకపోతే, వండిన కూర ఎందుకు కొరగాదని అభివర్ణించారు. తాను రాష్ట్రంలో రెండు దఫాలుగా 13 ఉమ్మడి జిల్లాలు పర్యటించానని, 3966 మంది బాదితుల దరఖాస్తులను స్వీకరించానని తెలిపారు. వైకాపా పాలనలో పూర్తిగా దగాపడ్డది, దిగాలు పడ్డది దళితులే అన్నారు. దళితుల ఆత్మగౌరవానికి గుర్తింపు ఇవ్వటం ద్వారా వైసీపీ ప్రభుత్వం పై పోరాటం సులభం అవుతుందన్నారు. విలేకరుల సమావేశంలో నేషనల్ నవ క్రాంతి పార్టీ పార్టీ అధ్యక్షులు కనకం శ్రీనివాసరావు, రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం అధ్యక్షులు శిరంశెట్టి నాగేంద్రరావు, దళిత మహిళా నాయకురాలు సరిత, పెరుమాళ్ళ తదితరులు పాల్గొన్నారు.

# విశ్రాంత ఉద్యోగి మెర్సి జోన్స్ మృతి



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: విశ్రాంత ఉద్యోగి పినపాటి మెర్సి జోన్స్(88) రూరల్ మల్లెపాడు గ్రామంలో మృతి చెందారు. ఈమె ప్రదానోపాధ్యాయురాలిగా పని చేస్తూ పదవి విరమణ పొందారు. ఈమె భర్త వసంతరావు విశ్రాంత ఆర్టిసి ఉద్యోగి ఇటీవల ఆయన కూడా మృతి చెందారు. ఈమెకు ముగ్గురు కుమారులు, ముగ్గురు కుమారులు. ఆమె భౌతికాయాన్ని ఉమ్మడి జిల్లా పరిషత్ చైర్మన్ కత్తెర హెని క్రిస్టినా,వైఎస్సార్సీపీ సీనియర్ నాయకులు,హార్వెస్ట్ ఇండియా అధినేత డాక్టర్ కత్తెర సురేష్ కుమార్,డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్(కర్నూల్)ఉన్నం అహెజ్జేలు సందర్శించి నివాళులర్పించారు.

# కొలకలూరు గ్రామ పార్టీ అధ్యక్షులుగా సురేష్



తెనాలి,మేజర్ న్యూస్: రూరల్ మండలం కొలకలూరు గ్రామ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ప్రసాదం సురేష్ నియమితులైన్నారు.గ్రామ కమిటీ తీర్మానం మేరకు శాసన సభ్యులు అన్నాబత్తుని శివకుమార్ సురేష్ ను నియమించారు. ఈమేరకు ఎమ్మెల్యే శివకుమార్ ని ప్రసాదం సురేష్ పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలసి కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ సందర్భంగా ప్రసాదం సురేష్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన ఎమ్మెల్యే శివకుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఎంపీటీసీలు సభ్యులు కాలిశెట్టి ఫణికుమార్,చెక్కా సీతమ్మ,వీరమల్లు కార్తికేయ,పినపాటి అనిల్ కుమార్,గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహ సాధనలో డాక్టర్ గొళ్ళమూడి కృషి ఎనలేనిది



గుంటూరు, మేజర్ న్యూస్: నూట ఇరవై ఐదు అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ స్థాపన కార్యరూపం దాల్చడంలో డాక్టర్ గొల్లమూడి రాజసుందరబాబు కృషి ఎనలేనిదని మాజీ మంత్రి ఎమ్మెల్సీ డొక్కా మాణిక్య వర ప్రసాద్ అన్నారు. గుంటూరు రెవిన్యూ కళ్యాణ మండపంలో మంగళవారం డాక్టర్ గొల్లమూడి రాజేందర్ బాబు ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ నిర్మాణ అంశంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తూ కృతజ్ఞంజలి సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డొక్కా మాణిక్య వరప్రసాద్ విచ్చేసి మాట్లాడారు. డాక్టర్ రాజా సుందరబాబు అధ్యక్షత వహించారు. డొక్కా తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ రాజ సుందర బాబు విద్యార్థి దశ నుంచే ఉద్యమ స్ఫూర్తిని కలిగి ప్రశ్నించే తత్వాన్ని అలవర్చుకున్నారని ఆయన దళిత వర్గాల ఎస్సీ ఎస్టీ అత్యాచార బాధితులకు నష్టపరిహారం ఇప్పించడంలోనూ ప్రభుత్వంతో ఉద్యమించడంలోనూ ఆయన ఎనలేని ఉద్యమ స్ఫూర్తిని అందిపుచ్చుకున్నారని ప్రశంసించారు. మనం ఎన్నో చట్టాలను సాధించుకున్నామని ఆ చట్టాల ప్రయోజనం ద్వారా ఎస్సీ ఎస్టీలు ఏ మేరకు లబ్ధి పొందారు అనే అంశంపై దళిత మేధావులతో మేదో మధనం జరగాల్సిన అవసరం ఉందని అన్నారు. డాక్టర్ రాజసుందర్ బాబు మాట్లాడుతూ త్వరలోనే మేధో మదన రౌండ్ టేబుల్ సమావేశాలను జిల్లా స్థాయిలోనూ రాష్ట్రస్థాయి లోను నిర్వహించడానికి ఆలోచన చేస్తామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డొక్కా చేతుల మీదుగా వివిధ ప్రజాసంఘాల నేతృత్వంలో రాజసుందర్ బాబుకు ఘన రీతిలో సత్కారం గావించారు. ఉద్యమ స్ఫూర్తితో పనిచేసిన పలువులు మహిళలకు కూడా సభా వేదిక పరంగా సన్మాన సత్కార కార్యక్రమాలను గావించారు. డాక్టర్ బి లక్ష్మనాయకు మాల మహానాడు నాయకులు కిషోర్ కుల్లెపూడి రాంబాబు పల్లె పోగు రవిబాబు జ్యోతి బాబు.తదితర నాయకులు పాల్గొన్నారు.

## వివా ది స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం




పెదకాకాని మేజర్ న్యూస్ : వివాది స్కూల్లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ నమూనాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. వృక్షాలను రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి అంటూ, ప్లాస్టిక్ వ్యర్థాల నుండి విద్యుత్ తయారీ సాధ్యం అంటూ విద్యార్థుల రూపొందించిన సహించు నమూనాలు ఆలోచింప చేశాయి. భౌతిక రసాయన శాస్త్రాలపై అవగాహన కలిగిస్తూ ఉపాధ్యాయులు విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించారు. సైన్స్ ప్రదర్శనలు తెరకరించిన తల్లిదండ్రులు విద్యార్థుల ప్రతిభను చూసి అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ ఎల్ టి కమాండర్ కే శ్రీనివాసరావు, వివా ప్రిన్సిపల్ చదలవాడ సరళ ,ఐబి ప్రోగ్రాం హెడ్ కే.మాధవి , ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దుగ్గిరాల జడ్.పి.హెచ్.ఎస్ గర్ల్స్ పాఠశాలలోనేషనల్ సైన్స్ డే సెలబ్రేషన్స్.



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ గర్ల్స్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు శోభా దేవి ఆధ్వర్యంలో బుధవారం నేషనల్ సెలబ్రేషన్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ సివి రామన్ చిత్రపటానికి పూలమానులు వేసి నివాళులర్పించారు. తదనంతరం పాఠశాలలో. డిబేట్ ఎస్సే రైటింగ్ క్విజ్ తదితర అంశాలపైన సెలబ్రేషన్స్ వేడుకల గురించి విద్యార్థినులుప్రసంగించారు పాఠశాలలో చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాలలో పోటీపడే విధంగా పిల్లలను తీర్చిదిద్దడం. చెప్పుకోదగ్గ విషయ మనే భావన తల్లిదండ్రుల నోట వినవస్తుంది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభాదేవి, ఉపాధ్యాయుల బృందంతో పాటు విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఘనంగా టైలర్స్ దినోత్సవం



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల పాత బిసి ప్రాంగణంలో బుధవారం టైలర్స్ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ రాష్ట్ర సభ్యులు లోకం భాస్కరరావు హాజరై మాట్లాడు తూ ప్రపంచవ్యాప్తంగా ద.ర్జీ ల దినోత్సవం ఫిబ్రవరి 28న ఘనంగా జరుపు కోవడం ఆనవాయితీగా వస్తుందన్నారు .టైలర్లకు సంవత్సరంలో 6 నెలల పని ఉండి మరో ఆరు నెలల పని లేక. బాధలు పడుతున్నారన్నారు. దుస్తులు తయారీకి సంబంధించి మెటీరియల్ ధరలు విపరీతంగా పెరగడంతో కుట్టుకూలీ చార్జీలు పెంచాక తప్పని పరిస్థితి లో ఈ పనిలో నిమగ్నమైనార న్నారు. రెక్కాడితే గాని డొక్కాడని టైలర్స్ జీవి తాలు వృద్ధాప్యంలో కంటిచూ పుతో పాటుగా అనేక అనారోగ్య సమస్యలతో బాధపడుతున్నారన్నారు .ప్రభు త్వాలు టైలర్స్ను ఆదుకొని అద్దె విద్యుత్ చార్జీలను ప్రభుత్వం భరించి రాయితీ ఇవ్వాలని అన్నారు. షాపులను మెరుగుపరుచుకోవడానికి వడ్డీ లేని రుణాలు ఇచ్చి ఇంటి స్థలాలు అందించి ప్రభుత్వమే నిర్మించాలని , కుటుంబానికి ఉద్యోగాల్లో ప్రాముఖ్యత కల్పించాలని లోకం భాస్కరరావు. అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు షేక్ అమీర్ జాన్ ఉపాధ్యక్షులు లక్ష్మయ్య కార్యదర్శి పాములు కోశాధికారి నాగేశ్వరరావు దర్జీలు ఉదయగిరి శ్రీనివాస రావు జనార్ధన్ శ్రీనివాసరావు శేషగిరిరావు అన్నమ్మా ఏసుబాబు భాషా నాగేంద్రబాబు జాన్ రమేష్ లక్ష్మీ పూర్ణసాయి సుభాని వలి తదితరులు పాల్గొన్నారు తదనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు.

## వైస్సార్సీపీ పార్టీ కార్యకర్తలు పలువురు తెలుగుదేశం పార్టీలో చేరిక



పెదకాకాని మేజర్ న్యూస్ : పెదకాకాని గ్రామం యువజన నగర్ లూథర్ గిరి ఏరియాకు చెందిన మండే వెంకటేశ్వరరావు, బురదగుంట కాళిదాసు, పిల్లి సతీష్, బొడ్డపాటి సుబ్బారావు ఆధ్వర్యంలో వైస్సార్సీపీ పార్టీ నుంచి పిల్లి ఆదినారాయణ, పిల్లి సుగుణ శేఖర్, పిల్లి కరుణాకర్, రంజుల రవీసాగర్, గంజి రవితేజ కరుకూటి సుమంత్ కోలాటపు శ్యామ్ గాలి సంసోను మాదాసు గిరీష్, రాజా మణికంఠ, ఎన్ శైలజ,. ఎం మాధురి, ఎన్ ఎంప్రియా, టి రూతురాణి, పి . సుధా, కొక్కిలిగడ్డ సంధ్యారాణి, కొక్కిలిగడ్డ వీరమ్మ, కొక్కిలిగడ్డ అన్నమ్మ, కొక్కిలిగడ్డ అంకమ్మ, కొక్కిలిగడ్డ రాజ్యం, ర్. కె. కుమారి, డి . వినయ్ తదితర కార్యకర్తలు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయ కులు సంగం డైరి చైర్మన్ ధూళి పాళ్ళ నరేంద్రకుమార్ సమ క్షంలో మంగళవారం తెలుగుదేశం పార్టీలో చేరిన్నారు. ఈ కార్యక్రమంలో పెదకాకాని గ్రామం పార్టీ అధ్య క్షులు కుక్కల మల్లిఖార్జున రావు, ప్రధాన కార్యదర్శి బోయపాటి రామ్ మోహన్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## సుమేధ హైస్కూల్లో సైన్స్ కార్నివాల్




గుంటూరు, మేజర్ న్యూస్ : స్థానిక ఎన్జీవో కాలనీ లోని సుమేధా హైస్కూల్లో జాతీయ విజ్ఞాన దినోత్స వాన్ని పురస్కరించుకొని బుధవారం సైన్స్ కార్నివాల్ -20 24 ఘనంగా జరిగింది. కార్యక్రమానికి విజన్ మల్టీ స్పెషాలిటీ డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ అభిలాష్, డాక్టర్ లతశ్రీ లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఇరువురు చేతుల మీదుగా సైన్స్ కార్ని వాల్ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సంద ర్భంగా కార్నివాల్ లోని ప్రతి సైన్స్ ఎగ్జిబిటును సందర్శించి, ఆ ఎగ్జిట్ ఎలా తయారు చేశారు దాని వలన మానవ మనుగడలో ఉపయోగమేమిటి దానిలో దాగివున్న ప్రిన్సిపిల్ ఏమిటి, ఆ పరికరాలను ఏ శాస్త్రవేత్త కనుగొ న్నారు అనే ఇత్యాది అంశాలను విద్యార్థులను అడిగి వారిలో విజ్ఞానాన్ని పెంపొందించారు. ప్రశ్నించే తత్వాన్ని అంతర్లీలం గా దాగివున్న సృజనాత్మకతను విజ్ఞానాన్ని వెలికి తీసే విధంగా సైన్స్ కార్నివాల్ లు ఎంతగానో దోహత పడతాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ డాక్టర్ సివి రామన్ సమాజానికి అందించిన భౌతిక శాస్త్రపరమైన విజ్ఞాన సేవలు ఎనలేనివని అన్నారు. నేటి విద్యార్థులు అలాంటి మహానుభావుల అడుగుజాడలను అనుసరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. జగదీష్ చంద్రబోస్, శాంతి స్వరూప్, భట్నాగర్, థామస్ ఎడిసన్, నికోలా టెస్లా, వెంకటరామన్ లాంటి శాస్త్రవేత్తలు నూతన ఆవిష్కరణలతో దేశాభివృద్ధికి దేశ శాస్త్ర సాంకేతిక పరమైన అంశాలలో ఎంతగానో కృషి చేశారని మున్నంగి చంద్రశేఖర్ రెడ్డి ప్రశంసించారు.

## తుళ్లూరులో ఘనంగా టైలర్స్ డే వేడుకలు



తుళ్లూరు మేజర్ న్యూస్ : రాజధాని ప్రాంతం తుళ్లూరులో బుధవారం టైలర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు జరిగాయి.స్థానిక పెద్ద బజారులో కన్యకా పరమేశ్వరి సత్రం వద్ద సెక్రటరీ మస్తాన్ వలీ టైలర్స్ వర్కర్స్ వెల్ఫేర్ జెండా ఆవిష్కరణ చేశారు. మొట్ట మొదటి సారి కుట్టు యంత్రాన్ని కనుగొన్న విలియమ్స్ హొవే కు దర్జీలు నివాళి అర్పించారు.అనంతరం జరిగిన సభలో టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ జానీ ( రేమాండ్ టైలర్స్) మాట్లాడుతూ,సాధారణ వస్త్రాన్ని కత్తిరించి కలిపి కుట్టి ఓ రూపాన్ని తెచ్చే దర్జీల జీవనం కష్టతరంగా మారిందని చెప్పారు. రెడీ మేడ్ వస్త్రాల వెల్లువ కారణంగా దర్జీల ఆదాయం గణనీయంగా తగ్గిందని,ప్రభుత్వం ఫెడరేషన్ ఏర్పాటు చేసి టైలర్స్ కు కుట్టు మిషన్ లు , రుణ సౌకర్యం కల్పించాలని కోరారు సిపిఎం నేత పేరం బాబురావు మాట్లాడుతూ వృద్ధాప్యంలో టైలర్స్ యొక్క జీవన విధానంలో ఆరోగ్య సమస్యలు వెంటాడుతున్నాయని ఆధు నిక కుట్టుమిషన్లు ప్రభుత్వం అందిం చాలని అదేవిధంగా ప్రత్యేకంగా వారికి షాపు అద్దెలో విద్యుత్తు లో ప్రభుత్వం సబ్సిడీ అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో కుమార్,కబీర్, షేక్ వలీ, తదితర దర్జీలు పాల్గొన్నారు.

## సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యం



గుంటూరు, మేజర్ న్యూస్ : సైన్స్ తోనే మానవ మనుగడ సాధ్యమని బాలకుటర్ వ్యవస్థాపకురాలు డాక్టర్ ఎన్. మంగాదేవి గారు అన్నారు. శ్రీవెంకటేశ్వర బాలకుటీర్, చేతన, చౌడవరంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఎన్. మంగాదేవి గారు మాట్లాడుతూ, విద్యార్థులు ప్రయోగాలు చేసే దిశగా ఎదగాలని, కొత్త ఆవి ష్కరణ రూపొందించాలని ఆకాంక్షించారు. అనంతరం చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి గారు మాట్లాడుతూ, సైన్సే నా మతం అని చాటిన సివి రామన్ సముద్రం నీలిరంగులో ఎందుకుంటుందో తెలియచెప్పిన రామన్ ఎఫెక్ట్ కనిపెట్టిన ఫిబ్రవరి 28 ని మనం జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపు కుంటామని, అందరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకొని జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులు శాస్త్రవేత్తల వివరాలను, వారి కృషిని వివరించారు. చిన్నారులు శాస్త్రవేత్తల అలంకరణలతో అందర్నీ అలరించారు. ఈ కార్యక్రమంలో బాలకుటీర్ సీఏవో దుర్గార ఘురామ్ గారు, ప్రిన్సిపల్స్ యం.డి. నస్రీన్, మల్లికార్జునరావు, వెంకటేశ్వరరావు, డీన్ లక్ష్మీ ప్రసన్న, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాత గుంటూరు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన ఎస్పీ



గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్: గుంటూరు నగరంలోని పాత గుంటూరు పోలీస్ స్టేషన్ ను బుధవారం జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆకస్మికంగా సందర్శించారు. స్టేషన్ తో పాటు పరిసరాలను పరిశీలించారు. రానున్న ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించాలని సూచించారు. ఫిర్యాదుదారుల పట్ల మర్యాదగా వ్యవహరించాలని కోరారు. ఆయన వెంట ఈస్ట్ సబ్ డివిజన్ ఏ.ఎస్.పి నాచికెట్ షెల్కే, పాత గుంటూరు సీఐ రమేష్ బాబు ఉన్నారు.

# వాలంటీర్ల సేవలకు విలువ కట్టలేం




(మొదటిపేజీ తరువాయి)

పరిధిలోని వార్డు వలంటీర్లకు ప్రోత్సాహక పురస్కారాల ప్రదాన కార్యక్రమం నిర్వహించారు. విశిష్ట అతిథిగా హాజరైన రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మాట్లాడుతూ వార్డు వలంటీర్లు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధి వంటి వారని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు చేరవేయడంలో వాలంటీర్ల పాత్ర ఎంతో కీలకమని చెప్పారు. వాలంటీర్లు చేస్తున్న సేవకు గుర్తింపుగానే.. ప్రభుత్వం పురస్కారాలను అందజేస్తున్నదని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థ అంటే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మానస పుత్రిక అని చెప్పారు. అలాంటి వ్యవస్థకు మీరంతా రథసారథులు అని వెల్లడించారు. సచివాలయం, వాలంటీర్ వ్యవస్థ ఇప్పుడు దేశంలోనే పెద్ద చర్చనీయాంశమైందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుంచి అనేక అధ్యయన బృందాలు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి మన రాష్ట్రంలో ఈ వ్యవస్థను ఎలా నడుపుతున్నారో తెలుసుకుని వెళుతున్నారని పేర్కొన్నారు.

**అభివృద్ధి, సంక్షేమంలో మీరే భాగస్వాములు**

రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమం విషయంలో వాలంటీర్ల భాగస్వామ్యం ఎంతో కీలకమైనదని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల అరాచకాన్ని ప్రజలు కళ్లారా చూశారని పేర్కొన్నారు. జన్మభూమి కమిటీల పేరెత్తాలంటేనే గతంలో ప్రజలు భయపడేవారని తెలిపారు. వాలంటీర్లు ఇప్పుడు ఏ ఇంటికి వెళ్లినా ప్రజలు చిరునవ్వుతో ఎదురెళ్లి స్వాగతం పలుకుతున్నారని చెప్పారు. తాము గడపగడప కార్యక్రమంలో ప్రజల వద్దకు వెళ్లినపుడు ప్రజలు వాలంటీర్ల గురించి చాలా గొప్పగా చెబుతున్నారని, ఇది తమ ప్రభుత్వానికి ఎంతో గర్వకారణమని వెల్లడించారు. ప్రభుత్వానికి మంచి పేరు వస్తోందనే ఆక్రోశంతోనే ప్రతిపక్షాలు వాలంటీర్లపై దుష్ప్రచారం చేస్తున్నారని తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో మొత్తం 1597 మంది వాలంటీర్లకు పురస్కారాలు అందజేస్తున్నామని చెప్పారు. ఐదుగురికి సేవా వజ్ర, 18 మందికి సేవా రత్న, మిగతా 1574 మంది సేవా మిత్ర పురస్కారాలను ప్రదానం చేస్తున్నామన్నారు.

**పేద ప్రజల పెన్నిధి జగనన్న : ఎమ్మెల్సీ ఏసురత్నం**

శాసనమండలి సభ్యుడు ఏసురత్నం మాట్లాడుతూ పేద ప్రజల పెన్నిధి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అని తెలిపారు. బడుగు, బలహీనవర్గాలు అన్ని విధాలుగా ఎదగాలనే లక్ష్యంతో తమ ప్రభుత్వం పనిచేస్తున్నదని తెలిపారు. ఇలాంటి గొప్ప ప్రభుత్వానికి తొలి సాక్షులు వాలంటీర్లే అని చెప్పారు.

**ప్రభుత్వ రథసారథులు వాలంటీర్లు : ఎమ్మెల్యే మద్దాలి గిరి**

స్థానిక ఎమ్మెల్యే మద్దాలి గిరి మాట్లాడుతూ వాలంటీర్లు ప్రభుత్వ రథసారథులు అని తెలిపారు. వారు చేస్తున్న సేవలు ఎప్పటికీ నిలిచిపోతాయన్నారు. మేయర్ కావటి శివనాగమనోహర్‌నాయుడు మాట్లాడుతూ ఓటమి భయంతో ప్రతిపక్షాలు వాలంటీర్లపై దుష్ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజల నుంచి ఏమీ ఆశించకుండా పనిచేస్తున్న ప్రభుత్వ సైన్యం వాలంటీర్లు అని చెప్పారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ బాలవజ్రబాబు, కమిషనర్ కీర్తి చేకూరి, ఆయా డివిజన్ల కార్పొరేటర్లు, ఆయా కార్పొరేషన్ల చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు. అనంతరం మంత్రి విడదల రజిని చేతుల మీదుగా వాలంటీర్లకు పురస్కారాల ప్రదానం జరిగింది.

## ఏదైనా గ్రహానికి వెళ్లి రిపోర్టు తేవాలా?:




**ఏపీ హైకోర్టు ఆగ్రహం**

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** గుంటూరు జిల్లాలోని వీరనాయకునిపాలెంలో అక్రమ మైనింగ్‌పై బుధవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఎం.ప్రభుదాస్ దాఖలు చేసిన ప్రజాప్రయోజన వ్యాజ్యంపై ఉన్నత న్యాయస్థానం విచారణ చేపట్టింది. రెండెకరాలకే అనుమతి తీసుకున్నారని.. 60 ఎకరాలకు ఫెన్సింగ్ వేసి అక్రమ మైనింగ్ చేస్తున్నారని పిటిషనర్ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. డీకే పట్టా భూముల్లో మైనింగ్ ఎలా చేస్తారని.. ఫిర్యాదులు వస్తున్నా ఎందుకు పట్టించుకోవట్లేదని ధర్మాసనం ప్రశ్నించింది. రెండు వారాల్లో స్టేటస్ రిపోర్టు ఇవ్వాలని గనులశాఖను ఆదేశించింది. అయితే, రెండు వారాల సమయం సరిపోదని న్యాయవాది చెప్పడంతో.. ఏదైనా గ్రహానికి వెళ్లి రిపోర్టు తేవాలా అని వ్యాఖ్యానించింది. మైనింగ్ శాఖ ఇచ్చే నివేదికలో తేడాలు ఉండొద్దని.. అదే జరిగితే స్థానిక న్యాయాధికారితో విచారణ జరిపిస్తామని హెచ్చరించింది. అవసరమైతే గనుల శాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా అధికారిని కోర్టుకు పిలుస్తామని తెలిపింది. తప్పుని తేలితే అధికారులు బాధ్యత వహించాల్సి ఉంటుందని స్పష్టం చేసింది.

**సీఆర్‌జెడ్‌లో నిర్మాణాలపై విచారణ..**

భీమిలి కోస్టల్ రెగ్యులేషన్ జోన్ లో నిర్మాణాలపై హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. సీఆర్‌జెడ్‌లో అక్రమ నిర్మాణాలు చేపట్టారంటూ జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్ దాఖలు చేసిన పిల్‌పై ఉన్నత న్యాయస్థానం విచారణ చేసింది. బీచ్ వద్ద శాశ్వత నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొన్నారు. విచారణ జరిపిన న్యాయస్థానం.. సీఆర్‌జెడ్‌లో నిర్మాణాలపై వెంటనే చర్యలు తీసుకోవాలని.. నిర్మాణ స్థలంలో ఉన్న యంత్రాలను సీజ్ చేయాలని సూచించింది. తీసుకున్న చర్యలపై నివేదిక ఇవ్వాలని ఆదేశించింది.

**రుషికొండ తవ్వకాలపై విచారణ వాయిదా..**

విశాఖపట్నంలోని రుషికొండపై అక్రమ తవ్వకాలు, భవన నిర్మాణాలు, గ్రావెల్ తరలింపుపై ఉన్నత న్యాయస్థానంలో విచారణ జరిగింది. జనసేన కార్పొరేటర్ పీతల మూర్తియాదవ్ దాఖలు చేసిన పిటిషన్‌పై హైకోర్టు విచారణ చేపట్టింది. కేంద్ర పర్యావరణ, అటవీ మంత్రిత్వశాఖకు నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికపై తీసుకునే నిర్ణయాన్ని కోర్టుకు సమర్పించేందుకు కేంద్ర ప్రభుత్వం తరపు న్యాయవాది రెండు వారాల సమయం కోరారు. ఇప్పటికే పిటిషనర్ ఎన్జీటీకి వెళ్లగా డిస్మిస్ చేశారని ప్రభుత్వం కోర్టుకు తెలిపింది. వాదనలు విన్న న్యాయస్థానం తదుపరి విచారణను రెండు వారాలకు వాయిదా వేసింది.

## విద్యార్థి దశ నుండి ఉత్తమ మార్గాలు ఎంచుకోవాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** విద్యార్థి దశలోనే విద్యార్థులు ఉత్తమ మార్గాలను ఎంపిక చేసుకోవాలని అవనిగడ్డ సిఐ త్రినాథ్ విద్యార్థులకు సూచించారు. ఎస్.వి.ఎల్ క్రాంతి విద్యా సంస్థలలోని విద్యార్థులకు బుధవారం నూటికి నూరు శాతం హాజరైన విద్యార్థులకు సిఐ చేతులమీదుగా బహుమతులను అందచేశారు. విద్యా సంస్థల డైరెక్టర్ దుట్టా ఉమామహేశ్వర రావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో 25 మంది విద్యార్థిని విద్యార్థులు 2023-24 విద్యా సంవత్సరంలో ఒక్క రోజు కూడా కళాశాల మానకుండా నూరు శాతం హాజరు కలిగిన విద్యార్థులకు ఒకొక్కరికి 7 వేల రూపాయల చొప్పున మొత్తం 1.75 లక్షల నగదు బహుమతులను అందచేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన మంచి మార్గాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్‌లకు యువత బానిస అవుతుందని, వాటి వినియోగం విద్యార్థి దశలో శ్రేయస్సు కరం కాదని, విద్యార్థులు ద్విచక్ర వాహనాలు లైసెన్స్ లేకుండా వినియోగిస్తున్నారని, ఏదైనా ప్రమాదం జరిగితే తల్లిదండ్రులు సమస్యలు ఎదుర్కోవలసి వస్తుందని అన్నారు. ఈ సందర్భంగా నూటికి నూరు శాతం హాజరైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ నాగేశ్వరరావు, కళాశాల అధ్యాపక సిబ్బంది, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొని ప్రసంగించారు.

## స్థల సేకరణపై ఎమ్మెల్యేని కలిసిన బీసీ నేతలు



**గుడివాడ, మేజర్ న్యూస్:** బీసీ భవన్ స్థల సేకరణపై ఎమ్మెల్యే కొడాలి నానిని బీసీ సంఘ నాయకులు దారం నరసింహారావు, రావులకొల్లు మల్లేశ్వర రావు బుధవారం కలిశారు. ఫైల్ పరిస్థితిపై మున్సిపల్ కమీషనర్, అధికారులను ఎమ్మెల్యే ఫోన్లో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఎన్నికల కోడ్‌కు ముందే స్థలాన్ని మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని బీసీ సంఘ నాయకులు ఎమ్మెల్యే నానిని కోరారు. అనుకూలంగా స్పందించడంతో ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలియజేశారు.

## వైఎస్సార్ రైతు భరోసా ద్వారా రైతులకు ఆర్థిక చేయూత



**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** అధిక పంట ఉత్పాదకత కోసం, నాణ్యమైన వ్యవసాయ వనరులను సమయానుకూలంగా కొనుగోలు చేయుటకు, సాగుదారులకు మద్దతు ఇవ్వడమనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి వైయస్సార్ రైతు భరోసా పథకం అమలు చేస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

బుధవారం ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నుండి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి వరుసగా ఐదో ఏడాది, ఈ ఏడాదికి మూడో విడతగా వైఎస్సార్ రైతు భరోసా- పీఎం కిసాన్, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు రైతన్నల ఖాతాలకు బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాలకు జమ చేసే కార్యక్రమ ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలెక్టరేట్ లోని వీ సి సమావేశ మందిరం నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ మండేపూడి పురుషోత్తం పాల్గొని వీక్షించారు. కార్యక్రమం అనంతరం జిల్లా కలెక్టర్ మీడియా వారితో మాట్లాడుతూ వై.ఎస్.ఆర్ రైతు భరోసా పి.యం కిసాన్ పథకము 2019-20 సంవత్సరం నుండి వరుసగా ఐదు సంవత్సరాలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చే విజయవంతంగా అమలు చేయబడుతున్నదన్నారు. 5 వ సంవత్సరము మూడవ విడతగా వై ఎస్ ఆర్ రైతు భరోసా పియం కిసాన్ 2023-24 సంవత్సరమునకు నిధులు నేడు విడుదల చేయటం జరుగుతున్నదన్నారు. జిల్లాలో 2023-24 సంవత్సరంలో మూడవ విడత నిధుల విడుదల నేడు 1,26,273 మంది భూ యజమాని, కౌలు రైతు కుటుంబాలకు రూ.25.51 కోట్ల డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్ఫర్ (డీబీటీ) ద్వారా నేరుగా వారి బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందన్నారు. అలాగే 2023-24 సంవత్సరంలో వై.ఎస్.ఆర్ రైతు భరోసా- పి.యం కిసాన్ 1,26,271 మంది రైతు కుటుంబాలకు రూ.169.89 కోట్ల నగదు వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. రబీ 2021-22, ఖరీఫ్ 2022 కాలానికి వైయస్సార్ సున్నా వడ్డీ పంట ఋణాలు క్రింద 22,521 మంది లబ్దిదారులకు రూ.4.38 కోట్లు అందించడం జరిగిందన్నారు. ఎవరైనా అర్హులైన రైతులు ఈ విడతలో లబ్దిపొందకపోతే, వారు తమ ఫిర్యాదులను ఆర్ ఈ వి ఎ ద్వారా నమోదు చేసుకొనవచ్చును, ఫిర్యాదులను నిర్ణీత సమయంలో ఆర్‌టీజీఎస్ వారిచే పరిష్కరింపబడతాయన్నారు. అనంతరం వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ క్రింద 1,26,273 మంది రైతులకు రూ.25,53,29,000/- ల చెక్కును, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాలు రబీ 2021-22, ఖరీఫ్ 2022 క్రింద జిల్లాలో 22,521 మంది రైతులకు 4,38,88,312/- చెక్కులను రైతులకు అందించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, పీడీ ఆత్మా రామాంజనేయులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** పట్టణంలోని వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ 16 మంది లబ్దిదారులకు రూ.24.94 లక్షలు మంజూరు.. వైద్యం చేయించుకున్న వారితో పాటు చేయించుకునే వారికి సైతం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ప్రభుత్వం ఆర్థిక సహకారం అందిస్తుంది.ప్రమాదవశాత్తు ఎవరైనా చనిపోయిన ఆ కుటుంబం రోడ్డున పడకుండా వైయస్ఆర్ భీమా పథకాన్ని అమలు చేస్తున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. ఇప్పటివరకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా నాలుగున్నరేళ్లలో 438 మంది అందజేశాము.అధికారంలోకి వచ్చిన అనతి కాలంలోనే ఆరోగ్యశ్రీ పథకానికి పూర్వ వైభవం తీసుకువచ్చి.. 108, 104 నూతన వాహనాలను ప్రవేశపెట్టి వైద్యరంగంలో విప్లవాత్మక మార్పులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీసుకొచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 1,2,3 తేదీల్లో రిలే నిరాహార దీక్షలు



తెనాలి, మేజర్ న్యూస్: కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదంలో నష్టపోయిన పసుపు రైతుల బాధితులకు నష్టపరిహారం చెల్లించే లిస్ట్ తెలుపనందుకు మార్చి 1,2,3 తేదీల్లో దుగ్గిరాల తహసీల్దార్ కార్యాలయం వద్ద రిలే నిరాహార దీక్షలు చేపడ తామని వి.వెంకట్రామయ్య,ఎం. శివసాంబిరెడ్డి పేర్కొన్నారు.స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగల ఎస్డబ్ల్యూఎఫ్ కార్యాలయంలో బుధవారం విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు.వెంకట్రామయ్య మాట్లాడుతూ ఘటన నేటికి 40 రోజులు గడుస్తున్న ప్రభుత్వం నుంచి ఎలాంటి స్పందన లేదన్నారు.ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ మార్చి ఒకటవ తేదీన జరిగే రిలే నిరాహార దీక్షలను శాసన మండలి సభ్యులు లక్ష్మణరావు ప్రారంభిస్తారని తెలిపారు. పసుపు రైతులకు మద్దతుగా వరి, మొక్కజొన్న,నిమ్మ రైతులు పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సాంబశివరావు, బ్రహ్మస్వరావు, సుబ్బారావు పాల్గొన్నారు.

## జైన్ హైస్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



గుంటూరు,మేజర్ న్యూస్ : సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ భారతదేశ వైజ్ఞానిక చరిత్రలో ఒక మైలురాయి అని జైన్ హై స్కూల్ ప్రిన్సిపాల్ పి కనకదుర్గ అన్నారు బుధవారం ఉదయం స్థానిక జైన్ హైస్కూల్లో సైన్స్ ఎక్స్పో 2024 ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జైన్ హై స్కూల్ డైరెక్టర్ మహమ్మద్ మున్ను ఆదేశాల మేరకు ఈ ఏడాది జైన్ హైస్కూల్లో పలు అంశాలపై విద్యార్థులు ప్రయోగాత్మక వైజ్ఞానిక ప్రదర్శనలు అందించారని అన్నారు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి ఇలాంటి వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు విద్యార్థులు పాఠ్యాంశాలలో నేర్చుకున్న ప్రయోగాత్మక ప్రదర్శనలు చేయడం తమ విద్యార్థుల ప్రతిభకు అద్భుత నిదర్శనమని అన్నారు అద్భుత ప్రతిభ చాటిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు ఈ కార్యక్రమంలో జైన్ హై స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోపూర్ణాహుతి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక సంపత్ నగర్ శ్రీ శారదా పరమేశ్వరి అమ్మవారి ఆలయ 58వ వార్షిక ప్రతిష్టా మహోత్సవాల సందర్భంగా బుధవారం హోమపూర్ణాహుతి జరిగింది అమ్మవారి మూలవిరాట్‌కు పంచనదుల నుండి సేకరించి పవిత్ర జలాలు, పంచామృతాలు, పలురకాల ఫలరసాలతో మాన్యాసపూర్వక రుద్ర అష్టోత్తర శతవార శ్రీశూక్త, దుర్గా శూక్తాలతో మహాభిషేకం, ప్రత్యేక పూజలు అలంకరణ జరిగాయి. వేద పండితుల ఆధ్వర్యంలో చండీహోమం పూర్ణాహుతి జరిగింది. పూర్ణాహుతిని పోలిశెట్టి శ్యాం చేతుల మీదుగా నిర్వహించారు. సువాసినులచే సామూహిక లలితా సహస్రనామ కుంకుమార్చన జరిగాయి. అధికసంఖ్యలో భక్తులు పూర్ణాహుతిలో పాల్గొన్నారు. ప్రముఖ సాహితీవేత్త పురాణం మహేశ్వరశర్మచే వివేకా చూడామని జగద్గురువు వ్యాఖ్యలపై ఆధ్యాత్మిక ప్రవచనం జరిగింది. కార్యక్రమాన్ని ఆలయ గౌరవ ప్రతినిధి పోలిశెట్టి శ్రీహరిప్రసాద్ పర్యవేక్షించారు.

## దుగ్గిరాల పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎస్పీ తుషార్ డ్యూటీ



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల పోలీస్ స్టేషన్ ను బుధవారం గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ దూడి . ఆకస్మిక తనిఖీ చేశారు .స్టేషన్ పరిధిలో కేసుల వివరాలు నియంత్రణ చర్యలు శాంతి భద్రతల పరిరక్షణ ఎలక్షన్ కు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. దుగ్గిరాల పోలీస్ స్టేషన్లో కంప్యూటర్ గది స్టేషన్ సిబ్బంది విశ్రాంతి గది లాకప్, స్టోర్ రూమ్ తదితర ప్రాంతాల్లో పర్యటించి తీసుకోవలసిన జాగ్రత్తలను అధికా రులకు సూచించారు .స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను దర్యాప్తు చేసి కేసులను తగ్గించాలని ఎస్పీ అధికారులను ఆదేశించారు. నేర నియంత్రణ అసాంఘిక చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై చర్యలు తీసుకోవాలన్నారు .రానున్న ఎన్నికల దృష్ట్యా పోలీస్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని విలేజ్ పోలీసు ఆఫీసర్ వ్యవస్థను బలోపేతం చేయాలన్నారు. . సమస్యాత్మక. గ్రామాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని నేర చరిత్ర కలిగిన వ్యక్తుల పై నిఘా కొనసాగించాలని ఎస్పీ తుషార్ దూ డీ అన్నారు .స్టేషన్కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెలుగుతూ ఉండాలన్నారు .ప్రజలకు మెరుగైన పోలీసింగ్ సేవలు అందించాలని ,పోలీసు శాఖపై నమ్మకం పెంపొందించేలా కృషి చేయాలని ఎస్పీ కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు మంగళగిరి టౌన్ సిఐ శ్రీనివాస్ మంగళగిరి రూరల్ సిఐ వెంకటరావు ,దుగ్గిరాల ఎస్సై సిహెచ్ ప్రతాప్ కుమార్ , స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అలరించిన హరికథా గానం



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయ అన్నమయ్య కళావేదికపై శ్రీ మదజ్జాదాదిభట్ల నారాయణ దాస కథాగాన కళాపరిషత్ ఆధ్వర్యంలో నారాయణదాసు 159వ జయంతి 79వ వర్ధంతి సందర్భంగా బుధవారం జరిగిన హరికథా గానం ప్రేక్షకులను ఆకట్టుకుంది. తొలుత ఆలయ కమిటి సహాయ కార్యదర్శి ఊటుకూరి నాగేశ్వర రావు, సంస్థ వారు జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. హరికథా పితామహుడు నారాయణ దాస విరచిత రామాయణం నవాహం సందర్భంగా ప్రముఖ హరికథా భాగవతారిణి జయంతి సావిత్రి తమ గాత్రధారణలో అరణ్యకాండలోని సుగ్రీవ మైత్రి, మాయలేడిని సంహరించడం వంటి తదితర అంశాలను విపులంగా వివరించారు. వీరికి వయోలిన్‌పై చావలి శ్రీనివాస్, మృదంగంపై యం. నగధరరావు వాయిద్య సహకారాన్ని అందించారు.

## మనసున్న మా రాజు జగన్ అన్న



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: సీఎం జగన్మోహన్ రెడ్డి మనసున్న మారాజు అని జీడిసీసీ బ్యాంక్ చైర్మన్ ఆర్. సీతారామాంజనేయులు (లాలుపురం రాము) అన్నారు. గుంటూరు రూరల్ మండలం లాలు పురం గ్రామంలో గృహ లబ్ధిదా రులు 246 మందికి బుధవారం ప్రభుత్వ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా రాము మాట్లా డుతూ... ఇంత వరకు ఏ ప్రభుత్వము కూడా పేదల సంక్షేమం గురించి పట్టించుకోలేదని విమర్శించారు. కులం మతం చూడకుండా అందరికీ పట్టాలు ఇవ్వటం ఆనందకరం అన్నారు. అందుకే మనం అందరం రెండు చేతులతో సీఎం జగన్ కు నమస్కారం చేయాలన్నారు. నవర త్నాల ద్వారా ప్రతి కుటుంబం ఏదో ఒక విధంగా లబ్ధి పొందారని వివరించారు. అనంతరం లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ అయిన పట్టాలు అందించారు. అలాగే ఉత్తమ వాలంటీర్లకు సత్కారం చేశారు. వాలంటీర్ల సేవలు అమూల్యమని రాము కొనియాడారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆదినారాయణ రావు, ఈ ఓ పి ఆర్ డి శ్రీనివాసరావు, గ్రామ కార్యదర్శి మీనాక్షి, గ్రామ సచివాలయం సిబ్బంది, అంగ న్వాడి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తెనాలి మంగళగిరిలో మెడికల్ షాపుల్లో విజిలెన్స్ తనిఖీలు




గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విజిలెన్సు అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారులకు బుధవారం వచ్చిన విశ్వసనీయ. సమాచారం మేరకు "బిల్లులు లేకుండా, ఫార్మాసిస్ట్ లేకుండా నాణ్యత లేని నాసిరకం మందులు అమ్ముతున్నారు. రాగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ డైరెక్టర్ జనరల్ వారి ఆదేశాల మేరకు, గుంటూరు రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్ మెంట్ అధికారి కె.ఈశ్వర రావు పర్యవేక్షణలో విజిలెన్స్ అధికారులు స్థానిక డ్రగ్స్ ఇన్స్పెక్టర్ తో కలసి తెనాలి, మంగళగిరి లోని మెడికల్ షాపులలో ఆకస్మిక తనఖీలు నిర్వహించారు. తెనాలి లోని) ప్రవీణ మెడికల్ %ఁ% జనరల్ స్టోర్, కొత్తపేట , సాయిబాబా %ఁ% కొ, బోస్ రోడ్ లలో తనిఖీలు చేసి లోపాలను కనుగొన్నారు. ఫార్మాసిస్ట్ లు లేకుండా మెడిసిన్స్ విక్రయించుచున్నారు. డాక్టర్ ప్రేస్కిప్షను లేకుండా మెడిసిన్స్ అమ్ముచున్నట్లు కనుగొనినారు. అమ్మకపు బిల్లులు లేకుండా మెడిసిన్స్ విక్రయించుచున్నారు. షెడ్యూలు రిజిస్టర్ నిర్వహించుట లేదు. మంగళగిరి లోని (శ్రీ భవాని మెడికల్ %ఁ% జనరల్ స్టోర్, మిద్దె సెంటర్) మాజేటి రాజేంద్ర మెడికల్ స్టోర్, మెయిన్ బజార్ లలో తనిఖీలు చేసి ఈ క్రింది లోపాలను కనుగొన్నారు.)కొనుగోలు బిల్లులు, అమ్మకపు బిల్లులు లేకుండా మెడిసిన్స్ విక్రయించుచున్నారు. షెడ్యూలు రిజిస్టర్ నిర్వహించుట లేదు. పై తనిఖీలలో విజిలెన్స్ ఎన్ఫోర్సు మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్.శ్రీనివాసులు రెడ్డి, స్థానిక డ్రగ్ ఇన్స్పెక్టర్ విజిలెన్స్ సిబ్బంది పాల్గొనినారు.

## ఓటర్ ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలి

గుంటూరు, మేజర్ న్యూస్ : ఓటరు జాబితా తుది ప్రచురణ అనంతరం జనవరి 23 వ తేది నుండి అందిన క్లైమ్ లను పరిశీలించి పరిష్కరించాల్సి వుందని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, నగరపాలక సంస్థ కమీషనర్ కేర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్, జిల్లా రెవెన్యూ అధికారి పెద్ది రోజా , ఆర్డిఓ శ్రీఖర్ ఓటర్ల జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆమ్ ఆద్మీ పార్టీ తరుపున డా. తాతా సేవా కుమార్ (రాష్ట్ర ఉపాధ్యక్షులు), బహుజన్ సమాజ్ పార్టీ తరపున చిరతనగండ్ల వాసు (గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇన్ చార్జ్ ), ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ తరపున బిళ్ళా సునీల్ (జిల్లా ప్రధాన కార్యదర్శి , జిల్లా ఆఫీస్ ఇన్చార్జి), తెలుగుదేశం పార్టీ తరుపున కంచర్ల శివరామయ్య ( కార్యాలయ సెక్రటరీ), వైయస్సార్ సి పి తరపున అత్తోట జోసఫ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితా తుది ప్రచురణ అనంతరం ఫారం 6,7,8 లకు సంబంధించి మొత్తం 50,776 క్లెయిమ్స్ అందాయని, వీటిలో 33,335 క్లెయిమ్స్ పరిష్కరించడం జరిగిందని, మిగిలిన 17,441 క్లెయిమ్స్ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పోలింగ్ కేంద్రాల పేర్ల మార్పు , లొకేషన్ చేంజ్ , 1500 ఓట్లు వున్న చోట క్రొత్త పోలింగ్ స్టేషన్ ఏర్పాటుకు ఈఆర్వోలు చర్యలు తీసుకోవాలన్నారు. ఆచార్య నాగార్జున యూనివర్శిటీ లో కౌంటింగ్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఎన్నికలకు సంబంధించి వివిధ పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలకు వివరణ ఈఆర్వోలు ఎప్పటికప్పుడు ఇవ్వాలన్నారు.

# దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చే బాధ్యత విద్యార్థులదే




గుంటూరు, మేజర్ న్యూస్ : భారతదేశాన్ని సూపర్ పవర్‌గా మార్చే బాధ్యత విద్యార్థులదేనని డీఆ ర్ డీ వో సైంటిస్ట్ – ఎఫ్ డాక్టర్ పీ. రామ సుబ్బారెడ్డి అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్‌లోని ఫిజిక్స్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో నేషనల్ సైన్స్ డే సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహిం చారు. ఈ కార్యక్రమాన్ని " ఇన్నో వేటివ్ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్ " అనే ఇతివృత్తం తో నిర్వహిం చారు. ఈ కార్యక్రమా నికి ముఖ్య అతిథిగా డీఆ ర్ డీ వో సైంటిస్ట్ – ఎఫ్ డాక్టర్ పీ. రామ సుబ్బారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులందరూ ఏదైనా అంశాన్ని లోతుగా పరిశోధిస్తేనే అత్యున్నత స్థాయి ఫలితాలను పొందగలమన్నారు. ఎప్పుడూ కూడా ఇతరులను అనుసరించే బదులు.... ఇతరులకు మీరే క్రియేటర్స్‌గా మారాలన్నారు. ఇప్పుడు కష్టపడి చదివితేనే మీరు భవిష్యత్‌లో ఉజ్వలంగా ఎదగగలరన్నారు. అడ్వాన్స్ composites ఫర్ డిఫెన్స్ అప్లికేషన్స్ గురించి వివరించారు. విద్యార్థులందరూ నానోటె క్నాలజీలో పట్టు సాధిస్తే మెడిసిన్, హెల్త్, ఎనర్జీ అండ్ ఎన్విరాన్‌మెంట్, బయోటెక్నాలజీ, అడ్వాన్స్ మెటీరియల్స్ అండ్ టెక్స్‌టైల్స్, మెకానికల్ ఇంజినీరింగ్ అండ్ రోబోటిక్స్, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి రంగాలలో ఉపాధి అవకాశాలు పుష్కలంగా లభిస్తాయన్నారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ పీ.నాగ భూషణ్, స్కూల్ ఆఫ్ అప్లైడ్ సైన్స్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్‌మెంట్ డీన్లు, విభాగాధిప తులు, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యం - ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణ లకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. జీరో వేకెన్సీ విధానంతో ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్ది, అధునాతన వైద్యాన్ని మన గుమ్మం ముందుకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు మాత్రమే దక్కుతుందని ఆయన కొనియాడారు. బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవా రం జరిగిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆర్థికంగా బలోపేతమై, అసమానతలు తొలగి అంతరాలు లేని అందమైన సమాజం ఆవిష్కృతమౌతుందన్నది ముఖ్యమంత్రి భావనగా ఆయన తెలిపారు. అందుకే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి మరిన్ని మెరుగులు అద్ది.. అన్ని రకాల జబ్బుల్ని ఆరోగ్యశ్రీలో చేర్చి.. నేడు అన్ని ప్రభుత్వాసుపత్రులలో ప్రతి ఒక్కరికీ కాణీ ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు సైతం సీఎం రిలీఫ్ ఫండ్ కింద నగదు మంజూరు చేస్తూ.. ఏ ఒక్కరూ వైద్యం అందక ఇబ్బంది పడే పరిస్థితులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. విలేజ్ క్లినిక్‌లు,



ఫ్యామిలీ డాక్టర్ తదితర కార్యక్రమాలతో తండ్రిని మించిన తనయుడుగా పేరు తెచ్చుకోవడమే కాక జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట అధునాతన వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా పరిపాలన చేస్తున్న మనసున్న ముఖ్యమంత్రి వైయస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలనీ... రానున్న ఎన్నికల్లో తిరిగి ఆయననే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనీ... ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు. రాష్ట్రంలో ప్రజలందరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలనే గొప్ప ఆశయంతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ వైద్య రంగంలో విప్లవాత్మకమైన సంస్కరణలకు శ్రీకారం చుట్టినట్లు ప్రభుత్వ విప్, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లేళ్ళ అప్పిరెడ్డి వెల్లడించారు. జీరో వేకెన్సీ విధానంతో ప్రభుత్వాసుపత్రులను బలోపేతం చేయడం ద్వారా కార్పొరేట్ ఆసుపత్రులకు ధీటుగా తీర్చిదిద్ది, అధునాతన వైద్యాన్ని మన గుమ్మం ముందుకే తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌కు మాత్రమే దక్కుతుందని ఆయన కొనియాడారు. బృందావన్ గార్డెన్స్‌లోని తన క్యాంపు కార్యాలయంలో బుధవారం జరిగిన కార్యక్రమంలో సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన చెక్కులను ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి స్వయంగా లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా లేళ్ళ అప్పిరెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి వైయస్ జగన్ రాష్ట్రంలో వైద్య, ఆరోగ్య రంగానికి అత్యధిక ప్రాధాన్యతనిస్తున్నట్లు వెల్లడించారు. అందరూ ఆరోగ్యం గా ఉన్నప్పుడే ఆర్థికంగా బలోపేత మై, అసమానతలు తొలగి అంత రాలు లేని అందమైన సమాజం ఆవిష్కృతమౌతుందన్నది ముఖ్యమం త్రి భావనగా ఆయన తెలిపారు. అందుకే దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకానికి మరిన్ని మెరుగులు అద్ది.. అన్ని రకాల జబ్బుల్ని ఆరోగ్యశ్రీలో చేర్చి.. నేడు అన్ని ప్రభుత్వాసుపత్రులలో ప్రతి ఒక్కరికీ కాణీ ఖర్చు లేకుండా కార్పొరేట్ వైద్యాన్ని అందుబాటు లోకి తెచ్చినట్లు చెప్పారు. ఆరోగ్యశ్రీలో లేని వ్యాధులకు సైతం సీఎం రిలీఫ్ ఫండ్ కింద నగదు మంజూరు చేస్తూ.. ఏ ఒక్కరూ వైద్యం అందక ఇబ్బంది పడే పరిస్థితులు లేకుండా అవసరమైన అన్ని చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు. విలేజ్ క్లినిక్‌లు, ఫ్యామిలీ డాక్టర్ తదితర కార్యక్ర మాలతో తండ్రిని మించిన తనయుడుగా పేరు తెచ్చుకోవడమే కాక జగనన్న ఆరోగ్య సురక్ష పేరిట అధునాతన వైద్యాన్ని అందరికీ అందుబాటులోకి తెచ్చినట్లు చెప్పారు. ప్రజారోగ్యమే ప్రభుత్వ లక్ష్యంగా పరిపాలన చేస్తున్న మనసున్న ముఖ్య మంత్రి వైయస్ జగన్‌కు ప్రజలంతా అండగా నిలవాలనీ... రానున్న ఎన్నికల్లో తిరిగి ఆయననే ముఖ్యమంత్రిగా ఎన్నుకోవాలనీ... ప్రభుత్వ విప్ లేళ్ళ అప్పిరెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుంటూరు అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ బందా రవీంద్రనాథ్, జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ బత్తుల దేవానంద్, కార్పొరేటర్ ఉడుముల లక్ష్మీ శ్రీనివాసరెడ్డి, సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీల్లో ఇంధన పొదుపు పాటించాలి




గుంటూరు, మేజర్ న్యూస్ : మున్సిపాలిటీలలో ఇంధన పొదుపు అవసరం తప్పనిసరి అని నగరపాలక సంస్థ ఎస్.ఈ.(ఎఫ్.ఏ.సి.) సుందర్రామిరెడ్డి తెలిపారు. ఏపి స్టేట్ ఎనర్జీ కన్జర్వేషన్ మిషన్ (ఏపిఎస్ఈసిఎం) ఆధ్వర్యంలో బుధవారం నగరపాలక సంస్థ కాన్ఫరెన్స్ హాల్లో జిఎంసి పంప్ ఆపరేట ర్లకు ఇందన పొదుపుపై శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఎస్.ఈ మాట్లా డుతూ స్థానిక సంస్థల్లో త్రాగ ునీటి సరఫరా విభా గంలోని పంప్ ఆపరేటర్లు ఇందన పొదుపు అంశంలో కీలకంగా ఉంటార న్నారు. స్థానిక సంస్థల ఆదాయంలో ఎక్కువ భాగం విద్యుత్ బిల్లుల చెల్లింపుకే వినియోగిస్తున్నందున ఇతర అభివృద్ధి పనులకు నిధులు అందుబాటులో ఉండడం లేదని, ఇంధనాన్ని ఆదా చేయడమే కాకుండా పర్యావరణ పరిరక్షణ కోసం కూడా ఇంధన సంరక్షణ కార్యకలాపాలను అమలు చేయాలన్నారు. అనంతరం పంప్ ఆపరేటర్లకు టూల్ కిట్లు, పార్టిసిపేషన్ సర్టిఫికెట్స్ అందించారు. శిక్షణలో సిఆర్డిపి సిఈ శివ ప్రసాదరాజు, ఈఈ శ్రీనివాస్, డాక్టర్ సుబ్రహ్మణ్యం, జి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

# పొన్నూరు లో ఘనంగా టైలర్స్ డే



పొన్నూరు మేజర్ న్యూస్ : టైలర్స్ డే సందర్భంగా పొన్నూరులో తోటమ్మ తల్లి గుడి వద్ద గల ఆఫీస్ వద్ద టైలార్స్ యూనియన్ పతాకాన్ని యూనియన్ అధ్యక్షురాలు శ్రీమతి బండారు.ఉమామహేశ్వరి ఆవిష్కరించారు. టైలర్ నదీమ్ అధ్యక్షత వహించగా ఉమామహేశ్వరి మాట్లాడుతూ ఎలియాస్ హెూవే కనిపెట్టిన కుట్టు మిషన్ నేడు. ప్రపంచములో కోట్లాదిమంది టైలర్ లకు జీవనో పాది అయిందని కుట్టు మిషన్ ద్వారా పనిచేసుకుంటూ తమకుటుంబాలనుపోషించికుంటూ తమపిల్ల లను ఉన్నత విద్య ద్వారా మంచి ఉద్యోగులు, లేదా మంచి స్థానాలలో నిలబెట్టుకోవడం జరిగిందనిఆమెఅన్నారు. ఏఐటీయూసీ గా ఉంది పొన్నూరు నియోజకవర్గ అధ్యక్షులు అరే టి రామారావు మాట్లాడుతు ఎలియాస్ హెూవే 1819సంవత్సరం జులై 9న అమెరికా దేశములో జన్మించారని, మెకానికల్ ఇంజనీరింగ్ చదివి కుట్టు మిషన్ కనిపెట్టటానికి చాలశ్రమచేసారని,1846సంవత్సరములో దాని పేటెంట్ హక్కులు పొందారని,ఈ మిషన్ యునైటెడ్ స్టేట్స్ లో తక్కువ దృష్టిని ఆకర్షంచడానికి జీర్ణించుకోలేక ఇంగ్లాండు వెళ్ళి పేటెంట్ హక్కు ను రూ 1250/లు కు విక్రయించారు. తరువాత కాలములో ఆయన భార్య అనారోగ్యానికి గురయ్యారు.అదేసమయంలో అమెరికాలో తన పేటెంట్ ను ఉల్లంఘిస్తూ కుట్టు మిషన్లు విస్తృతంగా తయారు చేసి విక్రయించటాని తెలుసుకొని అమెరికా దేశము వచ్చి కోర్టులో చాలా వ్యాజ్యాలు వేసిన తరువాత1854సంవత్సరములో తిరిగి పేటెంట్ హక్కు సాధించారు. కుట్టు మిషన్ పై ఫిబ్రవరి 28వ తేదీన సర్వహక్కులు పొందటంతో ఆరోజును ప్రపంచ టైలర్ లదినోత్సవంగా ప్రపంచ వ్యాపితంగా టైలర్లందరు జరుపు కుంటున్నారని ఆయన అన్నారు.ఈసందర్భముగా టైలార్లందరకు విప్లవాభివందనములు తెలియ చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్ లు రాజు,చాంద్ భాష, జిలానీ శ్రీనివాసరావు, మహిళా టైలర్లు జైతూన్,విజయ, ఆఫ్రిది, శారద ఉమామహేశ్వరి.తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి



గుంటూరు, మేజర్ న్యూస్ : భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల కారణంగా ఏమైనా మార్పులు చేస్తే వాటి వివరాలను బిఎల్‌ఓల ద్వారా ఓటర్లకు తెలియచేస్తామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. బుధవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటర్ల జాబితా స్పెషల్ సమ్మరి రివిజన్ 2024 పై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లోని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, ఎక్కడైనా పోలింగ్ కేంద్రాలను మార్చవలసి ఉంటే వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు, స్థానిక ఓటర్లకు తెలియచేస్తామన్నారు. బిఎల్‌ఓలు మార్చిన కేంద్రం పరిధిలోని ఓటర్లకు వివరించి, వారి నుండి సంతకాలు కూడా తీసుకోవాలని ఆదేశిస్తామని తెలిపారు. పోలింగ్ కేంద్రాలు, క్లైయిమ్స్ పై రాజకీయ పార్టీల ప్రతినిధుల అర్జీలు, ఫిర్యాదులను ఎప్పటికప్పుడు తీసుకొని, వాటి పరిష్కారానికి సత్వర చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పట్టణ ప్రణాళిక అధికారులు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను మరొకసారి పరిశీలించి, ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే తెలియచేయాలని ఆదేశించారు. ఈ నెల 19 నుండి 25 వరకు తూర్పు నియోజకవర్గంలో 339, పశ్చిమ నియోజకవర్గంలో 510 వివిధ క్లైయిమ్స్ అందాయని, వాటిని బిఎల్ ఓలు, సూపర్వైజరి అధికారులు క్షేత్ర స్థాయి పరిశీలన చేసిన నివేదిక మేరకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. సమావేశంలో పశ్చిమ నియోజకవర్గ ఈఆర్ఓ, అదనపు కమిషనర్ కె.రాజ్యలక్ష్మీ, ఏఈఆర్ఓలు ప్రదీప్ కుమార్, శ్రీనివాసరావు, సూపరిండెంట్లు ప్రసాద్, పద్మ, రాజకీయ పార్టీలైన టిడిపి నుండి ఓంకార్, వైఎస్సార్సీపి నుండి డి.జాని బాష, బిఎస్పి నుండి సిహెచ్. వాసు, బిజెపి నుండి పాండురంగ విఠల్, అమ్ ఆద్మీ నుండి సేవకుమార్, కాంగ్రెస్ నుండి డి.బాలాస్వామి పాల్గొన్నారు.

# వైసీపీ హయంలోనే బడుగు బలహీనవర్గాలకు అవకాశం



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో "బీసీ" లకు ఉన్నత పదవులు, ఉన్నత అవకాశాలు కల్పించింది వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీనే, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు సముచిత స్థానం మా హయాంలోనే అని ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నారు. బుధవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ నేడు నందిగామ మున్సిపాలిటీ చైర్మన్ గా బీసీ అయిన ఓర్సు లక్ష్మీకి అవకాశం కల్పించాం, గతంలో ఓసి జనరల్ స్థానంలో చైర్మన్ గా బాధ్యతలు నిర్వహించిన మండవ వరలక్ష్మి మృతి చెందడంతో ఆమె స్థానంలో ఎస్సీ మహిళ అప్పటి వైస్ చైర్మన్ గా ఉన్న మాడుగుల నాగరత్నమ్మ కి ఇన్ ఛార్జ్ చైర్మన్ గా చేశాం.. దురదృష్టవశాత్తు ఆమె కూడా అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది.. మళ్లీ ఎస్సీ, బీసీలకు అవకాశం కల్పించాలనే ఉద్దేశంతో పాకాలపాటి కిరణ్, ఓర్సు లక్ష్మీ లను వైస్ చైర్మన్ లుగా చేశాం అన్నారు.నందిగామ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా మైనారిటీ వర్గానికి చెందిన సీనియర్ నాయకులు మస్తాన్ కి, కంచికచర్ల ఎంపీపీగా మైనారిటీలకు, గతంలో కంచికచర్ల మార్కెట్ యార్డ్ చైర్మన్ బీసీ వర్గానికి చెందిన యాదవ మహిళ మార్త రజిని కి అవకాశాలు కల్పించాం అన్నారు.తెలుగు దేశ ప్రభుత్వంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఆయా రిజర్వేషన్ లు కల్పించబడిన స్థానాల్లోనే ఎస్సీ, బీసీ, మైనార్టీలకు అవకాశం ఇచ్చేవారు.కానీ జగనన్న పాలనలో నందిగామలో మా హయంలో "ఓసి జనరల్" స్థానాల్లో కూడా ఎస్సీ, బీసీ, మైనారిటీలకు అవకాశాలు ఇస్తున్నాం.అదేవిధంగా నందిగామ అభివృద్ధి విషయంలో కూడా.. మా పాలన నచ్చితేనే ఓటు వేయమనే విధంగా అభివృద్ధి చేసి చూపించాం.మార్చి 15 న కేంద్రీయ విద్యాలయం అడ్మిషన్లను ప్రారంభించేలా" ఆదేశాలు వచ్చాయి.అతి కొద్ది రోజుల్లోనే 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేసుకోబోతున్నాం అన్నారు.నందిగామలో మా 5 ఏళ్ళ పాలనలో ప్రజలకు చేయగలిగినంత మంచి చేశాం,గత 40 ఏళ్ళుగా నందిగామ లో ఏ ప్రభుత్వం, ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని ఎమ్మెల్యే ఆధ్వర్యంలో అభివృద్ధి చేశాం అన్నారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలకు ఉన్నత అవకాశాలు కల్పించిన వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి ఆయా వర్గాల ప్రజలంతా అండగా ఉంటారు.గతంలో తెలుగుదేశం పాలనలో నందిగామలో కొంతమంది "బడాబాబులు" పెత్తనం చేసేవారు.నేడు ఆ విధానానికి స్వస్తి పలికి.. నందిగామలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీలే పరిపాలన చేసేలా అవకాశాలు కల్పించాం అన్నారు.నందిగామ ప్రజలు గత బడా బాబుల పాలనకు నేడు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేలా జరుగుతున్న మా పాలనకు తేడాను గమనించాలి.ఎవరు మంచి చేశారో వారినే ఆశీర్వదించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ చైర్మన్ ఓర్సు లక్ష్మి, వైస్ చైర్మన్ పాకాలపాటి కిరణ్, కో ఆప్షన్ సభ్యులు మన్నెం దాసు, మరియమ్మ, ఇతర కౌన్సిల్ సభ్యులు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## గన్నవరం వాకర్స్ ఆధ్వర్యంలో జాతీయ సైన్స్ దినోత్సవం

**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** భారత దేశ భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి.రామన్ రామన్ ఎఫెక్టు అనే అద్భుత ఆవిష్కరణ చేసిన దానికి గుర్తుగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించు కుంటున్నామనీ పలువురు వక్తలు వివరించారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ అధ్యక్షులు మడుపల్లి బాలకృష్ణ మూర్తి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంచలనాత్మక ఆవిష్కరణకు గాను సి.వి.రామన్ కు నోబెల్ బహుమతి వచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హాస్టల్ విద్యార్థులు సైన్స్ ప్రాజెక్టుకు సంబంధించిన చిత్రలేఖనంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు వాకర్స్ అసోసియేషన్ నగదు బహుమతులు అందజేసింది. కార్యక్రమంలో లక్నో ఎయిర్ పోర్ట్ మాజీ డైరెక్టర్ ముక్కామల సుబ్బారావు, వాకర్స్ ఇంటర్నేషనల్ సభ్యులు కే.ఎన్.బాబూరావు, అసోసియేషన్ కార్యదర్శి వీసం ప్రసాదరావు, ఇంకా పీక పెద్దబ్బాయి, దోనవల్లి నాగేశ్వరరావు, సి. శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ టైలర్స్ డే



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ప్రపంచ టైలర్స్ డే సందర్భంగా కృష్ణాజిల్లా, గన్నవరంలో టైలర్స్ డే, వేడుకలను ఘనంగా నిర్వహించారు. కుట్టు మిషన్ రూపకర్త విలియమ్స్ హావే చిత్రపటానికి, పూలమాలవేసి, టైలర్స్ నివాళులర్పించారు. ఈ కార్ర్యమం లో గన్నవరం ట్రైలర్స్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు బి వెంకటేశ్వరరావు, మల్లికార్జున, కె కృష్ణయ్య, శ్రీనివాసరావు, బి సుబ్బారావు, బి వెంకట్రావు, రాజా, బాపులాల్, నాని, ఏసు, డేవిడ్, డి సి హెచ్ కృష్ణ, పాలయ్య బాబూలాల్, రాము, అన్వార్, ఈశ్వర్, బాండ్స్ వెంకటరమణయ్య, ఈశ్వర్‌బీ సాగ్ భాష,సర్దార్ చాన్ బాషా, జీలకర్ర శ్రీను, ఆఫీస్, రామచంద్రరావు, వెంకన్న బాబు, రాంబాబు అశోక్, షేక్ బాజీ, మాలాద్రి, చిత్రగోపాల్, బి శ్రీను, ప్రసాద్ డి ఈశ్వరరావు, వెంకట్రావు, తూతాపూర్ వెంకట్రావు, లక్ష్మణ్, మురళి, రవి, శివాజీ, పి వెంకటేశ్వరరావు, రామ్మోహన్ రావు, విజయ్, రసీదు, వెంకటాద్రి, వలీ, భాష బ్రదర్స్, చిరంజీవి, పుల్లారావు, సుబ్రహ్మణ్యం, శ్రీ లక్ష్మి, ఆదిలక్ష్మి, రామలక్ష్మి, విజయలక్ష్మి, రజిని కుమారి, నాగమణి, తదితరులు పాల్గొన్నారు.

## పట్టణ అభివృద్ధిలో రాజీ లేదు: సామినేని



**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** పట్టణాభివృద్ధిలో రాజీపడే ప్రసక్తే లేదని ప్రభుత్వవిప్, శాసన సభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసిన అభివృద్ధి పనులకు అడ్డుపడుతున్న వెనకడుగు వేసే ప్రసక్తే లేదన్నారు. పట్టణంలోని చెరువు బజార్‌లో 5కోట్ల రూపాయలతో అభివృద్ధి చేస్తున్న ఊర చెరువు అభివృద్ధి పనులను ఉదయభాను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ జగ్గయ్యపేట పట్టణాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తున్నామని జగ్గయ్యపేట పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతానని ఉదయభాను అన్నారు. ఊరచెరువు అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయని చుట్టూ గ్రిల్స్ ఏర్పాటు చేస్తున్నామని, ప్రహరీ గోడ చుట్టూ లైట్స్ ఏర్పాటు చేశామన్నారు. చెరువు రూపురేఖలు మార్చేసి బోటింగ్, వాకింగ్ ట్రాక్, లైటింగ్, గ్రీనరీ తదితర అన్ని రకాల వసతులను కల్పించనున్నట్లు ఉదయభాను తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, కాంట్రాక్టర్ తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ భారత్ సంకల్ప యాత్ర



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం వారు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న "వికసిత్ భారత్ సంకల్ప యాత్ర" కార్యక్రమమును బుధవారం నాడు మునిసిపల్ కమీషనర్ కే హేమమాలిని ఆధ్వర్యంలో నందిగామ పురపాలక సంఘ పట్టణ పరిధిలో గల రమణ కాలని అనసాగారంలో నిర్వహించారు.సదరు కార్యక్రమములో కేంద్ర ప్రభుత్వ పథకాల యొక్క ఆవశ్యకతను వివరించారు. సదరు పథకాల ద్వారా లబ్ది పొందిన లబ్దిదారులకు ఆయుష్ మాన్ భారత్ హెల్త్ కార్డులు పంపిణి చేసి, స్టాల్స్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధికార ప్రతినిధి కేదార్నాథ్ శర్మ, మెడికల్ ఆఫీసర్లు, ఐ.సి.డి.సి. సిబ్బంది, కార్యాలయ సిబ్బంది, సచివాలయ సిబ్బంది – వాలంటీర్లు, మెప్మా సిబ్బంది పాల్గొనడం జరిగినది.

## నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు మెటీరియల్ తనిఖీ




**గుడివాడ, మేజర్ న్యూస్:** నవరత్నాలు పేదలందరికీ ఇళ్లు పథకం కింద గుడివాడ నియోజకవర్గానికి సరఫరా చేసిన మెటీరియల్ ని విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బుధవారం తనిఖీ చేశారు. సబ్సిడీపై అందిస్తున్న ఈ మెటీరియల్ నాణ్యత సక్రమంగా ఉన్నదీ లేనిది పరిశీలించినట్లు చెప్పారు. సాధారణ తనిఖీలో భాగంగానే రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ బృందం ఈ తనిఖీలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కంట్రోల్, విజిలెన్స్ డీఈఈ వెంకటేశ్వరరావు, ఏఈ కృష్ణమూర్తి, గుడివాడ డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రవికాంత్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రామోజీ నాయక్, ఏఈ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అందజేయాలి



**గుడివాడ, మేజర్ న్యూస్ :** భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలను అందజేసి 1214 మేమోనూ వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్ల సాధనకు సీఐటీయూ, అనుబంధ సంఘాలతో కలిసి భవన నిర్మాణ రంగ కార్మికులు ఆర్డీవో కార్యాలయం వద్ద బుధవారం 2వ రోజు నిరసన చేపట్టారు.

## పాల సొసైటీ మాజీ అధ్యక్షులు చుండూరుకి ఘననివాళి



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** మండలం మునగపాడు గ్రామానికి చెందిన పాల సొసైటీ మాజీ అధ్యక్షులు, దివంగత చుండూరు నరసింహారావు ఈ నెల 14న అనారోగ్యంతో మృతి చెందారు. నేడు ఆయన సంస్మరణ సందర్భంగా మైలవరం ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మునగపాడులోని వారి నివాసానికి వెళ్లి, ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. చుండూరు నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. సొసైటీ అధ్యక్షులు చుండూరు విష్ణు, సర్పంచి పగడాల వెంకటేశ్వరరావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**కృత్తివెన్ను, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెపాలెంలో జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తొలుత భారత రత్న సి వి రామన్ చిత్ర పటానికి ప్రధాన ఉపాధ్యాయులు కొప్పినీడి సూర్య ప్రకాష్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ భౌతిక శాస్త్రం లో భారత కీర్తి కిరీటి,ప్రపంచ వైజ్ఞానిక రంగంలో భారత దేశపు బావుటాను ఎగురవేసి,భారత వైజ్ఞానిక రంగంలో ఏకైక నోబుల్ బహుమతి విజేతగా,అన్నింటికీ మించి భారత రత్న అవార్డు గ్రహీత సి వి రామన్ అని కొనియాడారు.ఈ సందర్భంగా విద్యార్థులచే ఏర్పాటు చేసిన సైన్స్ ఎగ్జి బిషన్ పలువురిని ఆకట్టుకుంది. విద్యార్థులను గ్రామస్థులు, ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్య క్రమం లో సైన్స్ ఉపాధ్యాయులు విజయ్ కుమార్,జల్లా రాజ్య లక్ష్మి, యేసు బాబు,మురళీ కృష్ణ, గరికపాటి రాజ్య లక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

## సీఐడీ ఎస్ఐగా పదోన్నతి పొందిన షమీమ్



**గుడివాడ, మేజర్ న్యూస్:** 1టౌన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ విధులు నిర్వహిస్తున్న ఎస్ కే షమీమ్ విజయవాడ సీఐడీ ఎస్ఐగా పదోన్నతి పొందారు. బుధవారం ఆయన గుడివాడ స్టేషన్లో రిలీవ్ అయి సీఐడీ విభాగానికి వెళ్లారు.

# అప్పుల భారం లేకుండా రైతు భరోసా ఉపయోగపడుతోంది

## రైతులకు అధికారులకు అనుసంధానంగా వ్యవసాయ సలహా మండళ్లు : జిల్లా కలెక్టర్ పి రాజాబాబు






**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** రైతులకు అప్పుల భారం లేకుండా రైతు భరోసా ఎంతగానో ఉపయోగపడుతోందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వైయస్సార్ రైతు భరోసా, సున్నా వడ్డీ పథకాల క్రింద బటన్ నొక్కి రైతులకు ఆర్థిక సాయం రాష్ట్ర వ్యాప్తంగా రైతుల ఖాతాల్లో జమ చేశారు. ఈ కార్యక్రమం వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ పాల్గొన్నారు. వైయస్సార్ రైతు భరోసా- పిఎం కిసాన్ పథకం కింద 5వ ఏడాది మూడవ విడత జిల్లాలో 1,58,485 మంది రైతులకు రు.31.90 కోట్లు, వైయస్సార్ సున్నా వడ్డీ పథకం కింద 2021-22 సం. రబీలో, 2022-23 సం. ఖరీఫ్లో మొత్తం 40,182 మంది రైతులకు రు.7.03 కోట్ల రూపాయల మెగా చెక్కులు జిల్లా కలెక్టర్ రైతులకు పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ప్రభుత్వం రైతులకు రెగ్యులర్ గా రైతు భరోసా అందిస్తోందన్నారు. ఇప్పటివరకు జిల్లాలో ఐదేళ్లుగా లక్షా 50 వేల మంది రైతులకు రు. 1,038 కోట్ల రూపాయలు అందించడం జరిగిందన్నారు. రైతులకు అధికారులు అందుబాటులో ఉంటూ వారికి అవసరమైన సూచనలు సలహాలు అందించేందుకు ప్రభుత్వం ఆర్బికేలు ఏర్పాటు చేసిందన్నారు. అంతేకాకుండా రైతులకు తాము పండించిన ధాన్యం మద్దతు ధరలు అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా గ్రామాల్లోనే ఏర్పాటు చేస్తున్నదన్నారు. రైతుల సమస్యలపై చర్చించేందుకు ఏర్పాటుచేసిన వ్యవసాయ సలహా కమిటీలు గ్రామస్థాయిలో మొదటి శుక్రవారం, మండల స్థాయిలో రెండవ శుక్రవారం సమావేశాలు నిర్వహించి, రైతుల సమస్యలపై చర్చించి, ప్రతి నెల జిల్లా స్థాయిలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సమావేశంలో చర్చించడం ద్వారా రైతుల సమస్యలు సత్వర పరిష్కారానికి వీలవుతున్నదని అన్నారు. తద్వారా రైతులకు అధికారులకు అనుసంధానంగా వ్యవసాయ సలహా మండళ్లు పనిచేస్తున్నాయని అన్నారు. రైతు క్షేమంగా లాభదాయకంగా ఉంటే ఆ గ్రామం జిల్లా రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని, ఈ విధంగా ప్రభుత్వం అన్ని రకాలుగా రైతులను ఆదుకున్నదని అన్నారు. రైతు భరోసా పథకం అమలు ద్వారా రైతులకు అప్పుల భారం లేకుండా ఉపయోగపడుతోందని అన్నారు.

**రైతుల అభిప్రాయాలు :**

బందరు మండలం పొట్లపాలెం గ్రామానికి చెందిన రైతు గాజుల నాగరాజు తనకు మూడున్నర ఎకరాల భూమి ఉందని, రైతు భరోసా పథకం ద్వారా గత ఐదేళ్లుగా ఏడాదికి రూ.13,500/- చొప్పున సాగుకు ముందుగానే జగనన్న మా ఖాతాల్లో జమ చేశారని, పంట పెట్టుబడికి చాలా ఉపయోగకరంగా ఉందన్నారు గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు అవసరమైన ఎరువులు పురుగు మందులు అందిస్తూ, ధాన్యం కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటు చేసి రైతులకు మద్దతు ధరలు అందిస్తూ రైతులను అన్ని విధాలుగా ఆదుకుంటున్నారని జగనన్నకు కృతజ్ఞతలు తెలిపారు.

బందరు మండలం రుద్రవరం ఆర్. గొల్లపాలెం గ్రామానికి చెందిన రైతు చోడవరపు గోపాలకృష్ణ మాట్లాడుతూ తనకు సొంతంగా మూడు ఎకరాల భూమి ఉందని, ఇప్పటికీ ఐదు విడతలుగా రైతు భరోసా క్రింద సాగు పెట్టుబడి అందిందని, పంటల సాగుకు ఎంతగానో ఉపయోగపడింది అన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వ్యవసాయ సలహా మండలి చైర్మన్ రాఘవరావు, కమిటీ సభ్యులు పట్టపు శ్రీనివాసరావు, ఆర్టీసీ జోనల్ చైర్మన్ పిన్నింటి మహేష్, దివి మార్కెట్ యార్డ్ చైర్మన్ కడవకొల్లు నరసింహారావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎన్. పద్మావతి, డి డీ మణి ధర్, జిల్లా ఉద్యాన శాఖాధికారి జే.జ్యోతి, పలువురు రైతులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే వసంతను శుభాకాంక్షలు తెలిపిన సీనియర్ న్యాయవాది కన్నెకంటి జీవరత్నం



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** మండలంలోని ఐతవరం గ్రామంలో ఎమ్మెల్యే వసంత కృష్ణ ప్రసాద్‌ను మాజీ బార్ అసోసియేషన్ అధ్యక్షులు, సీనియర్ న్యాయవాది కన్నెకంటి జీవరత్నం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. తెలుగుదేశం పార్టీలో చేరబోతున్న సందర్భంగా అభినందనలు తెలిపి పలు విషయాల పై చర్చించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ కాంట్రాక్టర్ గాడిపర్తి రామకృష్ణ, మాజీ వార్డ్ నెంబర్ సయ్యద్ ముత్తుజా తదితరులు పాల్గొన్నారు.




## టైలర్స్ డే సందర్భంగా ర్యాలీ

**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** పట్టణంలో టైలర్స్ డే సందర్భంగా పట్టణంలో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వై నూకాలమ్మ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వీరంకి వీరాస్వామిన్ పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నందిగామ టైలర్స్ అసోసియేషన్ సైదా, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గన్నవరం చేరుకున్న వైయస్ షర్మిల



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** బెంగళూరు నుంచి ప్రత్యక విమానంలో గన్నవరం విమానాశ్రయానికి కాంగ్రెస్ పార్టీ ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల బుధవారం చేరుకున్నారు. అనంతరం రోడ్డు మార్గాన విజయవాడ కాంగ్రెస్ పార్టీ కార్యాలయానికి బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా గన్నవరం విమానాశ్రయంలో వైయస్ షర్మిలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలుగుదేశం, జనసేన పార్టీలు భవన నిర్మాణా కార్మికులకు సంఘీభావం






**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తెలుగుదేశం, జనసేన పార్టీలు భవన నిర్మాణ కార్మికులకు అండగా ఉంటాము అధైర్య పడవద్దని చెప్పి సంఘీభావం తెలిపారు. అధికార పార్టీ చేస్తున్న అన్యాయాలకు నిరసనగా అవనిగడ్డలో బుధవారం భవన నిర్మాణ వర్కర్స్ యూనియన్ నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో రెవెన్యూ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న రిలే దీక్షలలో తెలుగుదేశం పార్టీ కృష్ణాజిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, జనసేన పార్టీ జిల్లా అధికార ప్రతినిధి రాయపూడి వేణుగోపాలరావు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబులు పార్టీ తరుపున మద్దతు తెలిపి మాట్లాడారు. భవన నిర్మాణ కార్మికులు వారి ప్రధానమైన కోర్కెలు అమలు చేయాలని పోరాటం చేస్తున్న కార్యక్రమంలో భాగంగా ఈ ప్రభుత్వం మెమో నెం 1214 ద్వారా భవన కార్మికుల యొక్క వెల్ఫేర్ సంఘాన్ని రద్దు చేసి ఈ సంఘాన్ని నడపడం చాలా భాదాకరమైన విషయం అని అన్నారు. గతంలో ఈ ప్రభుత్వం భవన కార్మికుల సంక్షేమ సంఘం ద్వారా వారికి కావలసిన అవసరాలను తీర్చుకునే వెసులుబాటు ఉండేదని, అయితే ప్రభుత్వం కొత్త జీవో తీసుకువచ్చి వారి యొక్క హక్కులను, స్వేచ్ఛకు భంగం కలిగిస్తుందని పక్కన ఉన్న తెలంగాణా రాష్ట్ర భవన కార్మికుల విషయంలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేస్తుందని, ముఖ్యంగా ఒక భవన నిర్మాణ కార్మికుడు ప్రమాదవశాత్తు మరణిస్తే ఆ కుటుంబానికి 6 లక్షల రూపాయల ప్రమాధ బీమా అందించి కుటుంబానికి అండగా నిలుస్తుందని భవన కార్మికులు సహజంగా మరణిస్తే ఆ వ్యక్తి కుటుంబానికి 2 లక్షల రూపాయలు ఇవ్వడం జరుగుతుందని, ఆ కుటుంబంలో వివాహ కానుక, కార్మికుడికి కావలసిన పనిముట్లు కూడా ప్రభుత్వం ఇచ్చి అండగా నిలుస్తుందని, అదే విధంగా తమిళనాడు, కర్ణాటక, కేరళ రాష్ట్రాల్లో ప్రభుత్వాలు అండగా నిలుస్తుంటే ఇక్కడ వైయస్ఆర్‌సిపి ప్రభుత్వం మాత్రం ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న 30 లక్షల మంది కార్మికులకు కన్నీరు తెప్పిస్తుందని, కార్మికుల యొక్క సంక్షేమాన్ని నవరత్నాల్లో చేర్చి వారి హక్కులను కాలరాస్తుందని, రాష్ట్రంలో వివాహ కానుక క్రింద భవన కార్మికుల కుటుంబంలో 18 సంవత్సరాల వయస్సు నిండి 10 వ తరగతి పాస్ అవ్వాలనే నిబంధన పెట్టి వివాహ కానుకలకు తూట్లు పొడుస్తుందన్నారు. రెక్కాడితే కానీ డొక్కాడని నిరుపేద భవన కార్మికులు వారి పిల్లలను చదివించుకోలేని పరిస్థితిలో ఉంటే 10 వ తరగతి పాస్ అయితేనే వివాహ కానుక ఇస్తామనడం పిచ్చి ఆలోచనగా చెప్పాలన్నారు. ప్రమాద భీమా క్రింద ప్రస్తుత జీవోలో కుటుంబంలో ప్రధానమైనటువంటి వ్యక్తి చనిపోతే భీమా వర్తించే విధంగా నిబంధన పెట్టడం బాధాకరం అని భవన కార్మికుల సంక్షేమ సంఘంలో ఆ కుటుంబంలో ఏ వ్యక్తి చనిపోయిన ప్రమాధభీమా వచ్చే సదుపాయం ఉండేదని, ప్రస్తుత ప్రభుత్వం అర్ధంలేని ఆలోచనలతో వారి యొక్క సంక్షేమ సంఘాన్ని రద్దు చేసి 2 వేల కోట్ల రూపాయలు వారి యొక్క కష్టార్జితాన్ని ప్రభుత్వం వాడుకోవడం భాధకరమైన విషయం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి జీవో నెం 1214 ను రద్దు చేసి వారి యొక్క సంక్షేమ బోర్డును పున: నిర్మించుకోవడానికి అవకాశం కల్పించాలని పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నామన్నారు. భవన నిర్మాణ కార్మికుల న్యాయమైన కోర్కెలు తీరేవరకు పార్టీ తరుపున అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ జనసేన పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు, అన్నపరెడ్డి ఏసుబాబు, మత్తి సుబ్రహ్మణ్యం, అవనిగడ్డ తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు యాసం చిట్టిబాబు, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి కొల్లూరి వెంకటేశ్వరరావు, రాష్ట్ర టిఎన్‌టియుసి ఉపాధ్యక్షులు చంద్ర వెంకటేశ్వరరావులతో పాటు తెలుగుదేశం, జనసేన పార్టీలకు చెందిన పార్టీ నేతలు తదితరులు పాల్గొనగా సిఐటియు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ దీక్షలలో పాల్గొన్న భవన నిర్మాణ కార్మికులు అన్నపరెడ్డి నాగేశ్వరరావు, శిరివెళ్ళ రాజశేఖర్, కొలుసు శ్రీనివాసరావు, బందెల రవి, దరావత్తు బద్దు, మద్దాల ఏసుబాబు, చెరుకూరి శ్రీనివాసరావు, యలవర్తి ఏసు, బొర్రా వెంకటేశ్వరరావు, నియోజకవర్గ భవన నిర్మాణ కార్మికుల సమన్వయ కర్త యాసం శ్రీనివాసరావులతో పాటు పలువురు పాల్గొన్నారు.

# వాలంటీర్లే ప్రభుత్వానికి, ప్రజలకు వారధులు



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** వీరు వాలంటీర్లు కాదు, ప్రజా సేవా వారియర్లు అని శాసన సభ్యులు సింహాద్రి రమేష్‌బాబు అన్నారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అవనిగడ్డ మండలంలోని 260 మంది వాలంటీర్లకు ప్రభుత్వం ప్రకటించిన వజ్ర, రత్న, మిత్ర అవార్డులతో సత్కరించారు. బుధవారం ఎం.పి.పి తుంగల సుమతీదేవి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు సింహాద్రి రమేష్‌బాబు మాట్లాడుతూ సచివాలయ సిబ్బందితో నిర్విరామంగా అవిశ్రాంతంగా పనిచేస్తూ ఎన్నో కుటుంబాలకు తలలో నాళిక మాదిగా సహాయ సహకారాలు అందిస్తున్నారని, కరోనా సమయంలో వాలంటీర్లు, వారియర్లుగా మారి కోవిడ్‌తో యుద్ధం చేశారని, వృద్దులు, గర్భిణీలు, బాలింతలకు ప్రత్యేక సేవ లందిస్తూ మందులు, వసతి భోజన సదుపాయాలకు లోటు లేకుండా చర్యలు తీసుకున్నారని, ఈ విషయం ప్రతి ఒక్కరికి తెలిసిందేనన్నారు. వీటితో పాటు గ్రామాల్లో వైద్యులు, పశు వైద్యులు, పోలీస్ సిబ్బందితో కలిసి పనిచేస్తూ, కురగాయలు, నిత్యవసర వస్తువులు, బియ్యం, రెడ్ జోన్ ఉన్న కరోనా బాధితులకు అందచేశారన్నారు. భారీ వర్షాలు కురిసిన సమయంలో ముప్పుకు గురైనా గృహాల్లోని గృహోపకరణాలు సురక్షిత ప్రాంతాలకు తరలించడంలో కూడా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది అంకిత భావంతో చిత్త శుద్ధితో పనిచేశారని సింహాద్రి గుర్తు చేశారు. ఈ సంవత్సరం వజ్ర నగదు ప్రోత్సాహకాలు, అవార్డులు సేవావజ్రకు 45 వేలు, సేవా రత్నకు 30 వేలు, సేవా మిత్రకు 15 వేల రూపాయలు జగన్‌మోహన్‌రెడ్డి ప్రకటించడంతో వాలంటీర్లకు దుసాలువా మెమోంటోలతో సత్కరించారు. వజ్ర బచ్చు ద్వారకి, రత్న నల్లగుళ్ళ నాగలక్ష్మీ, పులిగడ్డ అనూష, కటికల విజయలక్ష్మీ, పామర్తి లంకమ్మ, ఎం శరత్ ప్రసాద్ 2024 అవార్డులను పరిగణించే అవార్డులను ఒక సారి పరిశీలిస్తే వాలంటీర్ల పనితీరు, ఆ ప్రాంత కుటుంబాలు వ్యక్తం చేస్తున్న సంతృప్తి, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా వాలంటీర్ల హాజరు, ప్రతి నెల మొదటి రోజున వందశాతం లబ్ధిదారులకు ఫించన్ పంపిణీ, పలు సంక్షేమ పథకాల అమలులో వాలంటీర్ల క్లస్టర్ల పరిధిలోని లబ్దిదారుల గుర్తింపు, వివరాల నమోదు తదితర అంశాలను ఆధారంగా చేసుకుని సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులకు వాలంటీర్లను ఎంపిక చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.డి.ఓ ఎం మరియాదేవి, కృష్ణా, గుంటూరు జిల్లా రైతు విభాగ జోనల్ ఇన్‌చార్జ్ కడవకొల్లు నరసింహారావు, యువనాయకుడు సింహాద్రి వికాస్, జడ్.పి.టి.సి చింతలపూడి లక్ష్మీనారాయణ, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాషా, అవనిగడ్డ, పులిగడ్డ, దక్షిణచిరువోల్లంక సర్పంచ్‌లు గొరుముచ్చు ఉమా, దాసరి విజయ్, సనకా సుబ్రహ్మణ్యం పలువురు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మిక చింతనలతో మానసిక ప్రశాంతత



**గుడివాడ, మేజర్ న్యూస్:** గుడ్లవల్లేరు సంత రోడ్డులో వేంచేసియున్న శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి వారి దేవస్థాన 71వ వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి. బ్రహ్మోత్సవాల ముగింపు సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని బుధవారం ప్రారంభించారు. వేద పండితులు, దేవస్థాన కమిటీ పెద్దలు ఆలయ సంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యేకి స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ సత్యనారాయణ స్వామివారికి ఎమ్మెల్యే కొడాలి నాని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఎమ్మెల్యే నానికి వేద ఆశీర్వచనాలను పండితులు అందచేయగా, దేవస్థాన ధర్మకర్తల కమిటీ సభ్యులు స్వామి వారి ఫోటో జ్ఞాపికను అందజేసి ఆలయ సంప్రదాయం ప్రకారం దృశ్శాలతో సత్కరించారు. ఈ సందర్భంగా దేవస్థాన అభివృద్ధికి ఎమ్మెల్యే కొడాలి నాని రూ. 50వేలు అందచేశారు. అనంతరం దేవస్థాన కమిటీ పెద్దలతో కలిసి ఉత్సవాల ముగింపు అన్న సమారాధన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కొడాలి నాని ప్రారంభించి, భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఆధ్యాత్మిక చింతనలతో మానసిక ప్రశాంతత లభిస్తుందని, ప్రతి ఒక్కరు భక్తి భావనను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే కొడాలి నాని సూచించారు. అన్న సమారాధన కార్యక్రమంలో దేవస్థాన ధర్మకర్తల కమిటీ చైర్మన్ గుడివాడ గుప్తా, సభ్యులు కొమ్మనబోయిన రవిశంకర్, గుడ్లవల్లేరు వైస్ ఎంపీపీ సాయన రవి, మండల యూత్ అధ్యక్షుడు గుదే రవి, సింగంశెట్టి ఆదినారాయణ, కుంచపర్తి సాయి, కొడాలి సుధాకర్, కిషోర్ నాయుడు, వీరాబత్తిన రవి, మహారెడ్డి మురళి, సర్పంచ్ కోటప్రోలు నాగు, కోటప్రోలు బాబురావు, వేలాదిగా భక్తులు పాల్గొన్నారు.

## మఠం శివాలయం జీర్ణోద్ధరణ పనులకు అంకురార్పణ



**జగ్గయ్యపేట టౌన్, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** శ్రీ కాంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతి జగద్గురు శ్రీశ్రీశ్రీ శంకర విజయేంద్ర సరస్వతి మహా స్వామి అనుజ్ఞ తో, శ్రీ గురుదాం వ్యవస్థాపకులు గురూజీ గెంటేల వెంకటరమణ



ఆశీస్సులతో శ్రీ అన్నపూర్ణ సమేత కాశీ విశ్వేశ్వర స్వామి వారి దేవాలయం జీర్ణోద్ధారణ పనులకు అంకురార్పణ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. లక్క వజ్జుల విజయ సుబ్రహ్మణ్యం సిద్ధాంతి ఆధ్వర్యంలో వేకువజాము నుంచే గణనాధుని పూజ, పుణ్యా ఆవచనం, వరుణానయనం, హోమాలు, ఇత్యాది కార్యక్రమాలు శాస్త్రోక్తంగ నిర్వహించారు. సుబ్రహ్మణ్య సిద్ధాంతి నూతన దేవాలయ నమూనా పత్రాలను దేవాలయ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమానికి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## అక్రమ ఇసుక రవాణాను అడ్డుకుంటే అరెస్టులా?

### బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఇంచార్జి వై.నూకానమ్మ



**నందిగామ, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్:** మండలంలోని కంచల గ్రామం లో అక్రమ ఇసుక రవాణ చేస్తుంటే తెలుగుదేశం పార్టీ నందిగామ మండలపార్టీ అధ్యక్షులు విరంకి వీరస్వామి అడ్డుకుంటే,ఇరవై మంది పోలసులు వచ్చి అక్రమంగా వీరస్వామిని లాకుంటు ఇడ్చుకుంటు పోలీస్ వ్యాన్ లోకి విసిరి వేసి, పోలీస్ స్టేషన్ కీ తీసుకువెళ్లడాన్నీ జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి, మరియు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నుకానమ్మ యాదవ్ తీవ్రంగా ఖండించారు. బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఇసుక అక్రమంగా రవాణా చేస్తున్న వారిని ఆపకుండా, వారిపై చర్యలు తీసుకోకుండా, అధికార పార్టీ నాయకుల అండతో పోలిసులు ఈ విధంగా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న వారిని పోలీసులు అరెస్ట్ చేయడం ఏంటని ప్రశ్నించారు.ఈ అక్రమ చర్యలను జాతీయ బిసి సంక్షేమ సంఘం పూర్తిగా ఖండిస్తుంది, మరోసారి పునారావృతం అయితే చూస్తూ ఉండేది లేదు అని, జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఇంచార్జి యలగాల నుకానమ్మ యాదవ్ హెచ్చరించారు.వీరస్వామి కి జాతీయ బిసి సంక్షేమ సంఘం ఎళ్ల వేళల అండగా ఉంటుంది అన్నారు.

## బ్యూటీ పార్లర్ కోర్సులో భాగంగా క్షేత్ర సందర్శన



**గన్నవరం, ఫిబ్రవరి 28, మేజర్ న్యూస్ :** ఉంగుటూరు మండలం, ఆత్కూరు గ్రామంలో యూనియన్ బ్యాంక్ గ్రామణ స్వయం ఉపాధి శిక్షణా కేంద్రం లో బ్యూటీ పార్లర్ మేనేజ్ మెంట్ లో శిక్షణ పొందుతున్న శిక్షణార్థులు గన్నవరంలో గల పింక్స్ న్యాచురల్ బ్యూటీ పార్లర్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పార్లర్ నిర్వాహకురాలు రజిని కుమారి శిక్షణ పొందుతున్న శిక్షణార్థులు ఎంత పెట్టుబడి పెట్టాలి, కస్టమర్ల ను ఏ విధంగా వచ్చే లా చేయాలి, కస్టమర్స్ కి సర్వీసెస్ ఎలా ఇవ్వాలి, మనం ఎలాంటి ప్రొడక్ట్స్ వాడాలి, ఎంత ఛార్జ్ చేయాలి మొదలైన వాటి గురించి వివరించారు. అనంతరం శిక్షణా కేంద్ర డైరెక్టర్ మాట్లాడుతూ ఈ క్షేత్ర సందర్శన బ్యూటీ పార్లర్ కోర్సు లో భాగంగా సందర్శించటం జరిగిందని, ప్రస్తుతం జరుగుతున్న శిక్షణలు, త్వరలో జరగబోయే శిక్షణల గురించి మరిన్ని వివరాల కోసం శిక్షణా కేంద్రాన్ని లేదా 6304254730, 9440772382 నెంబర్‌లలో సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో శిక్షణా కేంద్ర సిబ్బంది రామకృష్ణ, కిరణ్మయి పాల్గొన్నారు.

## తెలుగు జన విజయ సమావేశానికి తరలి వెళ్ళిన జనసైనికులు




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** తాడేపల్లి గూడెంలో నిర్వహించనున్న తెలుగు జన విజయ సమావేశానికి నియోజకవర్గం నుండి జనసైనికులు పెద్ద ఎత్తున తరలి వెళ్ళారు. పారిశ్రామిక వేత్త విక్కుర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం తాడేపల్లిగూడెంలో నిర్వహించనున్న తెలుగు జన విజయ సమావేశానికి నియోజకవర్గంలోని ఆరు మండలాల నుండి సుమారు 130 కార్లలో ఆరు మండలాల పార్టీల అధ్యక్షుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా తరలి వెళ్ళారు. కార్లకు జనసేన పార్టీ జెండాలు ప్రధాన రహదారులలో రెపరెపలాడాయి.

## ఘనంగా నేషనల్ సైన్స్ డే




**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని అవనిగడ్డలోని పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని భారతదేశంలో ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 8 వ తేదిన జరుపుకుంటున్నారని, సివి రామన్ ఎఫెక్ట్‌ను కనిపెట్టిన చంద్రశేఖర్ వెంకట రామన్ 1928 ఫిబ్రవరి 28 వ తేదిన తన పరిశోధన ఫలితాన్ని ధృవపరుచుకున్నారని గురుకుల పాఠశాల ప్రధానాచార్యులు కుమార్ అన్నారు. ఆయన పరిశోధన ఫలితాన్ని ధృవపరిచిన రోజునే నేషనల్ సైన్స్ డే గా జరుపుకుంటున్నారని చెబుతూ ఈ సందర్భంగా సివి రామన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళ్ళు అర్పించారు. శారదా యుపి స్కూల్ లో కరస్పాండెంట్ ఎన్.ఎస్.ఆర్.కె ప్రసాద్ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించి సైన్స్ ఎగ్జిబిషన్ ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా విద్యార్థులకు ఎన్.ఎస్.ఆర్.కె ప్రసాద్ బహుమతులు అందచేసి విద్యార్థులను అభినందించారు.

## పార్క్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయండి



**విజయవాడ కార్పొరేషన్, మేజర్ న్యూస్ :** విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణానది ఫేస్ 2 రిటైనింగ్ వాల్ వెంబడి అత్యంత సుందరంగా ఆహ్లాదకరమైన పార్కు ఏర్పాటుకు కనకదుర్గ వారధి నుంచి పోలీస్ కాలనీ డిపి స్టేషన్ వరకు నిర్మాణం అవుతున్న రిటైనింగ్ వాల్ పార్క్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించి వేస్తున్న పేవర్ బ్లాక్ ను నాణ్యత ప్రమాణాలలో రాజీ పడకుండా అవసరమైతే బ్యాచులను పెంచి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. పాత్వే ను పరిశీలించి, మలుపులు అత్యంత సుందరంగా ఉండాలని అన్నారు. కనులకు విందుల అనిపించేలా మొక్కల్ని పెట్టి గ్రీనరీ వర్క్ వెంటనే మొదలు పెట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ఈ పర్యటనలో కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తోపాటు అడిషనల్ కమిషనర్ జనరల్ ఎ.మహేష్, చీఫ్ ఇంజనీర్ ఏం ప్రభాకర్ రావు, డిప్యూటీ ఇంజనీర్ పార్క్స్ పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన పెడన మున్సిపల్ కమిషనర్



**పెడన, మేజర్ న్యూస్ :** ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా పెడన మున్సిపల్ కమిషనర్ గా తనను నియమించినందుకు జి ల్లా కలెక్టర్ పి.రాజ బాబును మర్యాద పూర్వ కంగా కలవడం జరిగిం దని నూతన మున్సిపల్ కమిషనర్ బి. వెంకటరామయ్య తెలిపారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్ లోని ఛాంబర్‌లో జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు ను మర్యాదపూర్వకంగా కలిసామన్నారు.